పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 152 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 3-9-2026 పేజీలు 12 వెల 5/-

# ఉద్వాసన ఖాయం!..

## కొండా సురేఖను పట్టించుకోని అధిష్ఠానం..

**అపాయింట్‌మెంట్ ఇవ్వని కేసీ వేణుగోపాల్**

**రోజంతా ఏఐసీసీ కార్యాలయంలో పడిగాపులు**

**క్లుప్తంగా మాట్లాడి పంపించిన మల్లికార్జున ఖర్గే**

**నిరాశతో వెనుదిరిగిన మంత్రి సురేఖ**

**ఖర్గే, వేణుగోపాల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి వేర్వేరుగా భేటీ**

**కొండా వ్యవహారాన్ని అంతర్గత అంశంగా చూడొద్దు**

**క్రమశిక్షణా రాహిత్యంగా చూడాలని కోరిన రేవంత్**



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: మీడియా టుడే**
మంత్రి కొండా సురేఖ విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ అత్యంత కఠిన వైఖరితో ఉన్నట్లు తెలుస్తోంది. ఆమెను మంత్రివర్గం నుంచి తప్పించడం దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. అధిష్ఠానం పెద్దలను కలిసి వివరణ ఇచ్చుకునేందుకు ఢిల్లీకి వచ్చిన సురేఖకు ఇక్కడ ఊహించని పరాభవం ఎదురైంది. ఆమె వివరణను వినేందుకు కూడా అధిష్ఠానం ఆసక్తి చూపలేదు. రోజంతా ఏఐసీసీ కార్యాలయంలోనే వేచి చూసినప్పటికీ.. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆమెకు అపాయింట్‌మెంట్ ఇచ్చేందుకు నిరాకరించారు. చివరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వద్దకు వెళ్లగా.. ఆయన కూడా కేవలం కంటితుడుపు చర్యగా క్లుప్తంగా మాట్లాడి పంపించివేశారు. ఎలాంటి హామీ, ఊరట లభించకపోవడంతో కొండా సురేఖ తీవ్ర నిరాశ, అసంతృప్తితో ఢిల్లీ నుంచి వెనుదిరిగారు. వెళ్లే ముందు ముఖ్యమంత్రిపై, ఉపముఖ్యమంత్రిపై ఆమె తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో.. ఇక వేటు వేయాల్సిందేనన్న నిర్ణయానికి అధిష్ఠానం వచ్చినట్లు తెలుస్తోంది. ఏ క్షణంలోనైనా ఆమెను బర్తరఫ్ చేసే అవకాశం ఉందని ఏఐసీసీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కాగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ బుధవారం మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. తొలుత మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్ సమావేశమై.. కొండా సురేఖ అంశంపై సమగ్ర నివేదికను, టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సూచనలను హైకమాండ్ ముందు ఉంచారు. భవిష్యత్తులో ఎవరూ పార్టీ లైన్ దాటకుండా ఉండేందుకు కఠిన చర్యలు తప్పనిసరి అని అన్నారు. అయితే తుది నిర్ణయాన్ని అధిష్ఠానానికే వదిలేస్తున్నామని తెలిపారు. మల్లికార్జున ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లను సీఎం రేవంత్‌రెడ్డి వేర్వేరుగా కలిశారు. మంగళవారం రాత్రే కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయిన రేవంత్.. బుధవారం మరోసారి కేసీతో సమావేశమయ్యారు. ఆ తర్వాత ఖర్గేను కలిశారు. ప్రభుత్వానికి, పార్టీకి నష్టం చేకూర్చిన కొండా సురేఖ వ్యవహారాన్ని అంతర్గత ప్రజాస్వామ్యంగా కాకుండా, తీవ్రమైన క్రమశిక్షణ రాహిత్యంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధిష్ఠానాన్ని ముఖ్యమంత్రి కోరినట్లు తెలిసింది. అలాగే, ప్రభుత్వానికి రెండున్నరేళ్ల కాలం ముగిసినందున.. మంత్రుల పనితీరు, సమర్థత ప్రాతిపదికన మంత్రివర్గ ప్రక్షాళనకు అనుమతించాలని కోరినట్లు సమాచారం. ఈ సందర్భంగా సామాజిక సమీకరణాలు, ప్రాంతాల వారీగా ఆశావాహుల జాబితాను, నామినేటెడ్ పోస్టులు, త్వరలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల వివరాలను అధిష్ఠానానికి అందజేశారు. ఇవే కాకుండా రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్), వెయ్యిరోజుల పాలనపైనా అధిష్ఠానంతో రేవంత్ చర్చించినట్లు తెలిసింది.

# మళ్లీ సీఎంగానే అసెంబ్లీకి కేసీఆర్

**తెలంగాణ సాధించిన వ్యక్తిని రాజీనామా చేయమని అడిగే అర్హత రేవంత్‌కు లేదు**

**సెటిల్మెంట్లకు అడ్డాగా సీఎం రేవంత్ ఇల్లు**

**ఓట్లేసిన విద్యార్థులే ఆ పార్టీకి పిండాలు పెడతారు: కేటీఆర్**



**హైదరాబాద్, సెప్టెంబరు 2 : మీడియా టుడే**
ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ ముఖ్యమంత్రిగానే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించి పెట్టకుంటే.. ఈ రోజు రేవంత్‌రెడ్డి సీఎం అయ్యే వారే కాదని అన్నారు. అలాంటి వ్యక్తిని రాజీనామా చేయాలని మాట్లాడుతున్న రేవంత్ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. సింగపూర్‌లో లీ కువాన్ యూను గౌరవించుకున్న మాదిరిగానే తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను శాశ్వతంగా గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రేవంత్‌రెడ్డి వెయ్యి రోజుల పాలన అన్ని రంగాల్లో అట్టర్‌ఫ్లాప్ అని విమర్శించారు. రేవంత్‌రెడ్డి మాటల్లో చెప్పాలంటే.. క్రిమినల్ వేస్ట్ అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై రూపొందించిన చార్జిషీట్‌ను కేటీఆర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనలో జరిగిన 30 స్కాములను ఆయన చదివి వినిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇల్లే సెటిల్మెంట్లకు అడ్డాగా మారిందని, పారిశ్రామికవేత్తల తలకు తుపాకీ పెట్టి బెదిరింపులకు దిగుతున్న పరిస్థితి కొనసాగుతోందన్నారు. అజ్ఞానం, అబద్ధం, అరాచకం, అవినీతి అనే నాలుగు తలల బుస కొడుతున్న అనుముల నాగుపాము రాష్ట్రాన్ని పాలిస్తోందని, 30శాతం కమీషన్ లేకపోతే ఏ పనీ చేయడంలేదని ధ్వజమెత్తారు. వెయ్యి రోజుల పాలనలో అనుముల బ్రదర్స్ ఆనకొండల్లా ఎదిగిపోయారని విమర్శించారు. అక్రమ సంపాదన విషయంలో తలెత్తిన విభేదాల వల్లే.. మంత్రులు బహిరంగంగా తన్నుకుంటున్నారన్నారు. ఎంగిలి మెతుకుల కోసం కుక్కలు కొట్లాడుకుంటున్నట్లుగా.. మంత్రివర్గంలో కీచులాటలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ఆర్థిక ఇంజన్ అయిన హైదరాబాద్‌ను పూర్తిగా కుప్పకూల్చారని, కమీషన్లు ఇస్తేనే ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తీసేస్తామంటూ సెటిల్‌మెంట్లు చేస్తున్నారన్నారు. గోదావరి నీళ్లను చంద్రబాబుకు సమర్పించేసి.. తెలంగాణ హక్కులకు రేవంత్ తీరని నష్టం కలిగించారన్నారు.

# జాతీయ జలభద్రతకు ఏకీకృత కార్యాచరణ

**'జల్‌సంచయ్' సదస్సులో మంత్రి ఉత్తమ్**




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2 : మీడియా టుడే**
దేశవ్యాప్తంగా చేపట్టే ప్రతి జల సంరక్షణ పనిని ఒకే సమగ్ర ప్రణాళిక పరిధిలోకి తీసుకురావాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన జల్ సంచయ్.. జన్ భాగీదారీ సదస్సులో ఆయన ప్రసంగించారు. నీటి సంరక్షణను కేవలం ఇంజినీరింగ్ కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలని పిలుపునిచ్చారు. తాగునీరు, వ్యవసాయ స్థిరత్వం, గ్రామీణ జీవనోపా?ధి, పర్యావరణ పరిరక్షణకు జలభద్రతే అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాన నీటి సంరక్షణకు ప్రతి ఇంట్లో సదుపాయం, ప్రతి గ్రామానికీ విశ్వసనీయమైన సామూహిక జలవనరు ఉండాలని సూచించారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ పథకాలతోపాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎ?సఆర్) నిధుల ద్వారా జలసంరక్షణ పనులు జరుగుతున్నాయని.. వీటి మధ్య సరైన సమన్వయం లేకపోతే ఆశించిన ఫలితాలు పొందలేమన్నారు. ప్రతి జలసంరక్షణ ఆస్తిని (చెక్‌డ్యామ్‌లు, చెరువులు తదితర) జియో ట్యాగింగ్ చేసి, ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించాలని ప్రతిపాదించారు.

## ఏబీసీ చైర్మన్‌గా మోహిత్ జైన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్స్ (ఏబీసీ) చైర్మన్‌గా మోహిత్ జైన్ ఎన్నికయ్యారు. బెన్నెట్ కోల్మన్ అండ్ కో లిమిటెడ్ (బీసీసీఎల్) చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (పబ్లిషింగ్), బోర్డు సభ్యుడిగా ఉన్న మోహిత్ జైన్ 2026-27 సంవత్సరానికి గాను ఏబీసీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో 43 ఏళ్ల తర్వాత బీసీసీఎల్‌కు చెందిన ప్రతినిధి మరోసారి ఏబీసీ చైర్మన్ పదవిని చేపట్టినట్లయింది. ప్రింట్ మీడియా రంగంలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న మోహిత్ జైన్.. ప్రచురణ, వ్యాపార కార్యకలాపాలు, పరిశ్రమ వ్యవహారాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. కెమికల్ ఇంజనీరింగ్‌తో పాటు ఎంబీఏ చదివిన జైన్.. 2021-22లో ఇండియన్ న్యూస్‌పేపర్ సొసైటీ (ఐఎన్ఎస్) అధ్యక్షుడిగా సేవలందించారు. రెండు దశాబ్దాలకు పైగా ఐఎన్ఎ?సతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. ప్రపంచ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్ గ్లోబల్ సూపర్‌వైజరీ బోర్డులోనూ మోహిత్ జైన్ మూడేళ్లు పనిచేశారు. ప్రస్తుతం ఇంటర్నేషనల్ న్యూస్ మీడియా అసోసియేషన్ దక్షిణాసియా విభాగం బోర్డు వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

# ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల..

**పాయకరావుపేటలో నీరు వదిలిన సీఎం**

**హారతిపట్టి సాష్టాంగ నమస్కారం**

**గోదావరి, కృష్ణా సహా రాష్ట్రంలోని నదులన్నీ అనుసంధానిస్తాం**

**తెలుగుతల్లికి జలహారతి ఇస్తాం**

**వచ్చే ఏడాదికి అప్పన్న పాదాల చెంతకు**

**జలం ఉంటే జీవం, జీవితం.. సాగు, బాగు**

**ఎడమ కాలువకు 4,192 కోట్లు ఖర్చు**

**4 లక్షల ఎకరాలకు సాగునీరు..**

**9 లక్షల మందికి తాగునీరు**

**విశాఖ పరిశ్రమలకు 23 టీఎంసీలిస్తాం**

**ఈ కాలువను మరింత విస్తరిస్తాం**

**ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి సంధానిస్తాం**

**ఉత్తరాంధ్ర.. ఉత్తమాంధ్ర, ఉన్నతాంధ్ర: సీఎం**





**పాయకరావుపేట, సెప్టెంబరు 2 మీడియా టుడే**
గోదారమ్మ, కృష్ణమ్మ సహా రాష్ట్రంలోని నదులన్నిటినీ అనుసంధానించి తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ పవిత్ర లక్ష్యాన్ని సాధించి ప్రతి ఎకరాకూ నీళ్లిస్తామని చెప్పారు. అందులో భాగంగానే నిన్న కృష్ణమ్మను తరలించి (వెలిగొండ) కరువు పీడిత మార్కాపురం ప్రాంతానికి నీళ్లిచ్చామని.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీటిని తెచ్చామని చెప్పారు. బుధవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పీఎల్ పురం గ్రామంలోని క్రాస్ రెగ్యులేటర్ వద్ద ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఆయన విడుదల చేశారు. అనంతరం పూజలు చేసి, జలహారతి ఇచ్చారు. గోదారమ్మకు సాష్టాంగ ప్రణామం చేశారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. రాష్ట్ర గీతంలో శంకరంబాడి సుందరాచారి చెప్పినట్లు.. 'గల గలా గోదారి కదిలిపోతుంటేను.. బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను.. బంగారు పంటలే పండుతాయి' అనే పాటను నిజం చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుందని ఆయన చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులంటే ఆధునిక దేవాలయాలని నమ్ముతానన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని గడిచిన ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్‌తో కలిసి తాను ప్రజల వద్దకు వచ్చానని.. మీరంతా నిండు మనసుతో ఆశీర్వదించారని.. ఆ దీవెన ఫలితంగానే నేడు అనకాపల్లికి గోదారమ్మ వచ్చిందని చెప్పారు. 'ఉత్తరాంధ్ర గడపలో అడుగుపెట్టిన గోదావరికి ప్రణమిల్లుతున్నాం. మీరంతా కూడా నమస్కరించి స్వాగతం పలకాలి' అని సీఎం భావోద్వేగంతో ప్రజలకు పిలుపిచ్చారు. నిన్న వెలిగొండ ప్రాజెక్టుతో కృష్ణమ్మను కరువు పీడిత మార్కాపురం ప్రాంతానికి తీసుకెళ్లామన్నారు. శ్రీశైలం మల్లన్న పాదాల చెంత నుంచి మార్కాపురం చెన్నకేశవుడి చెంతకు కృష్ణమ్మ దిశ మార్చుకుని నల్లమల కొండలను చీల్చుకుని వచ్చిందని తెలిపారు. గోదావరి నది మూడు పాయలై (గౌతమి, వశిష్ఠ, వైనతేయ) సముద్రంలో సంగమిస్తుంటే.. ఇప్పుడు పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి తరలివచ్చిందన్నారు. తాను హెలికాప్టర్‌లో వస్తూ చూశానని, అద్భుతమైన పనితీరుకు నిదర్శనంగా కాలువలు కనిపిస్తున్నాయని తెలిపారు. తూర్పు కనుమలు, అడవులు, వాగులు, నదులు, వంకలు, హైవేలను దాటుకుని అన్నవరం సత్యదేవుడి ఆశీస్సులతో గోదావరి ఇక్కడకు వచ్చిందన్నారు. ఇక్కడి నుంచి వచ్చే ఏడాదికి సింహాద్రి అప్పన్న చెంతకు తీసుకెళ్తామని.. భవిష్యత్‌లో అరసవిల్లి సూర్యనారాయణుడి వద్దకు తరలించి వంశధారకు అనుసంధానిస్తామని స్పష్టంచేశారు. కృష్ణా గోదావరి నదులను ఉపయోగించుకుని ప్రజలకు మంచి చేయాలన్నదే తన జీవితాశయమన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే.. గోదావరి నీళ్లు సులభంగా ఈ ప్రాంతానికి రాలేదు. అనే క సవాళ్లు అధిగమించి ఇక్కడ వరకు నీటిని తరలించుకుని వచ్చాం. ఏలేరు సైఫన్, పంపా నది, తాండవ, వరహ నదులపై అక్విడెక్ట్‌లు ఏర్పాటు చేసుకుంటూ.. కొండ ప్రాంతాల్లో వందల మీటర్లు తవ్వుకుంటూ కొన్నిచోట్ల ఫ్లైఓవర్లు కట్టుకుంటూ నది పైనుంచి నది ప్రవహించేలా చేసుకుంటూ తీసుకొచ్చాం. అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో భూవివాదా న్ని, కుమ్మరిలోవ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాం. సరిగా పనిచేయకపోతే వదిలిపెట్టనని, జైల్లో కూడా పెడతానని హెచ్చరించి కాంట్రాక్టర్లతో పని చేయించాను. ఎంతో శ్రమ పడడం వల్ల ఫలితం వచ్చింది. ఎడమ కాలువ నిర్మాణానికి ఇప్పటివరకూ రూ.4,192 కోట్లు ఖర్చు చేశాం. 2014-19తోపాటు ఈ రెండేళ్ల కాలంలో రూ.2,382 కోట్లు వ్యయమయ్యాయి. మరో రూ.800 కోట్లు ఖర్చు చేస్తాం. మొత్తం రూ.3,200 కోట్లు నేను సీఎంగా ఉండగా వ్యయం చేసినట్లవుతుంది. ఎడమ కాలువ ద్వారా వస్తున్న గోదావరి జలాలతో 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

# నేనుండగా కాంగ్రెస్‌ను ఎవరూ కబ్జా చేయలేరు

**మా ఇంటికే వచ్చి మమ్మల్నే గెంటేస్తామంటే ఊరుకోం**

**రాష్ట్రంలో మళ్లీ వైఎస్ రాజశేఖరరెడ్డి యుగం వస్తుంది**

**అడ్డంకులు ఎదురైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటా**

**సీఎం అయ్యే సమయం వస్తే బ్రహ్మదేవుడూ ఆపలేడు**

**నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలు**



**నల్లగొండ, సెప్టెంబరు 2: మీడియా టుడే**
కాంగ్రెస్ బలోపేతానికి ఇతర పార్టీల నాయకులను ఆహ్వానించామని, కానీ తమ ఇంటికే వచ్చి తమనే గెంటేస్తామంటే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హెచ్చరించారు. తనలో అణువణువు కాంగ్రెస్ రక్తమే ఉందని, తాను ఉన్నంత వరకూ కాంగ్రెస్‌ను ఎవరూ కబ్జా చేయలేరని స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా నిఖార్సైన నాయకుడిగా ఉంటూనే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానని, నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగొద్దని కోరే సందర్భంలోనే తాను తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నానని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంలలో బుధవారం వైఎ?సఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల చెప్పుచేతుల్లోనే ప్రభుత్వం నడవకూడదని, కొందరు మీడియా సంస్థల అధిపతులు చెబితే ప్రభుత్వం పని చేయకూడదనేదే తన ఆలోచన అన్నారు. నిజాయితీగా పాలించి ప్రజలకు న్యాయం చేయాలని తాను కోరుకుంటున్నానన్నారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు వేరేలా ఉన్నాయని, ఆ విషయంలోనే తాను అప్పుడప్పుడు సీరియస్ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందే తప్ప వ్యక్తిగతంగా ఎవరినీ విమర్శించలేదన్నారు. రాహుల్‌గాంధీ, మీనాక్షి నటరాజన్‌ను కలిసి ఈ విషయాలు చెప్పానని, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్‌తోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తున్నానని పేర్కొన్నారు. తాను చెబుతున్న విషయాలను అధిష్ఠానం పరిశీలించి కష్టాలు పడే కార్యకర్తలను కాపాడుతుందనే నమ్మకం ఉందని అన్నారు. రాష్ట్రంలో రాజశేఖర్‌రెడ్డి యుగం మళ్లీ వస్తుందని రాజగోపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్ లాంటి నేత మరొకరు లేరని, తాము రాజశేఖరరెడ్డి శిష్యులమని కోమటిరెడ్డి సోదరులం గర్వంగా చెప్పుకుంటామన్నారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తలు సీఎం.. సీఎం అని నినాదాలు చేస్తుండగా.. ఆ టైమ్ వస్తే బ్రహ్మదేవుడు కూడా ఆపలేడని రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అనంతరం కొంతమంది ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మాట్లాడిన రాజగోపాల్‌రెడ్డి.. ఏబీఎన్-ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీపై తన ఆక్రోశం వెళ్లగక్కారు.

మీడియా టుడే
గురువారం, సెప్టెంబర్ 3, 2026

# ముఖ్యమైనహెచ్చరికమేకలుకొనుగోలుచేసేవారందరూజాగ్రత్తగాఉండండి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 2 మీడియా టుడే ప్రతినిధి** ప్రస్తుతం రాజస్థాన్, అజ్మీర్, కిషన్‌గఢ్ ప్రాంతాలకు చెందిన కొంతమంది వ్యక్తులు ఫేస్బుక్. ఇంస్టాగ్రామ్. వాట్సాప్.వంటి సోషల్ మీడియా ద్వారా ?210/నిస్త్ర, ?220/నిస్త్ర వంటి చాలాతక్కువధరలకుమేకలుఅమ్ముతున్నామనిప్రకటనలుచేస్తున్నారు.దయచేసి అందరూ చాలాజాగ్రత్తగాఉండండి.ఇలాంటి తక్కువ ధరల ప్రకటనలను నమ్మి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల నుంచి కొంతమంది కొనుగోలు దారులు అక్కడికి వెళ్లి మోసపోయినట్లు సమాచారం ఉంది.మోసంచేసే విధానంసాధారణంగా ఇలా ఉంటుందని కొంతమంది బాధితులుచెబుతున్నారు: బరువులో మోసం:మేకలను కొనుగోలుచేసినతర్వాత బరువును మార్చడంలేదా తప్పుగా చూపించడం ద్వారా కొనుగోలుదారుడికి భారీ నష్టం కలిగించే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో 50% వరకు బరువులో తేడా చూపించినట్లు కూడాఆరోపణలుఉన్నాయి.ఉచిత ట్రాన్స్‌పోర్ట్ అనిచెప్పడం:100 మేకలకు పైగా కొనుగోలు చేస్తే ట్రాన్స్‌పోర్ట్ ఫ్రీ అని ముందుగా చెబుతారు. కానీమేకలకుడబ్బులుచెల్లించిన తర్వాత ట్రాన్స్‌పోర్ట్ డబ్బులు అదనంగా ఇవ్వాలని అడిగే అవకాశంఉంది. మధ్యలో వాహనం మార్చాలని చెప్పడం:వాహనం సుమారు 150--200 కిలోమీటర్లు వెళ్లిన తర్వాత, ఇక ఈ వాహనం వెళ్లదని, మరో వాహనంలోమేకలనుమార్చాలనిచెప్పేఅవకాశంఉంది.వాహనం మార్చే సమయంలో మోసం: మేకలనుమరోవాహనంలోకి మార్చే సమయంలో కొనుగోలుదారుడిపై ఒత్తిడి తీసుకువచ్చి, మేకలను అక్కడే వదిలేయమని చెప్పవచ్చు. ఈ సమయంలోమేకల నుదొంగిలించే లేదా వాహనంతో సహావెళ్లిపోయే ప్రమాదం ఉంటుంది.మేకలకు ఆహారం/నీరు ఇవ్వాలి అని చెప్పడం:కొన్ని సందర్భాల్లో వాహనాన్ని మారుమూల ప్రాంతంలో ఆపి, మేకలకు ఆహారం లేదా నీరు ఇవ్వాలనిచెప్పవచ్చు. కొనుగోలుదారుడు వాహనం దిగిన సమయంలో వాహనాన్ని మేకలతో సహా తీసుకెళ్లే ప్రమాదంకూడాఉంది. చాలా తక్కువధర కనిపించిందని వెంటనే నమ్మి డబ్బులు చెల్లించకండి.మేకలు కొనుగోలు చేసే ముందు:అమ్ముతున్న వ్యక్తి పేరు, చిరునామా,ఆధార్ వ్యాపారవివరాలు ధృవీకరించండి. వీలైనంతవరకు స్వయంగా ఫార్మ్.లేదామార్కెట్‌కువెళ్లిపరిశీలించండి .మేకల బరువును స్వతంత్రంగా మరోసారి చెక్ చేయండి. కొనుగోలు మరియు ట్రాన్స్‌పోర్ట్ వివరాలను రాతపూర్వకంగా తీసుకోండి ట్రాన్స్‌పోర్టర్, డ్రైవర్ మరియు వాహనంవివరాలనుముందుగానే ధృవీకరించండి.సరైన ధృవీకరణ లేకుండా పెద్ద మొత్తంలోఅ డ్వాన్స్.చెల్లించకండి.సాధారణ మార్కెట్ ధర కంటే చాలా తక్కువ ధరకు మేకలు ఇస్తామని చెప్పేవారి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండండి. అందరూ అప్రమత్తంగా ఉండండి .ఇలాంటిమోసాలకు ఎవరూ బలి కాకుండా జాగ్రత్తపడండి. ఈ మెసేజ్‌ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడుమరియుఇతర రాష్ట్రాల్లో ఉన్నమేకల రైతులు, వ్యాపారులు,కొనుగోలుదారులు మరియు మీకు తెలిసిన ప్రతిఒక్కరి కీవీలైనంత ఎక్కువగాషేర్చెయండి. మీరుచేసేఒక్కషేర్.వల్లఒకరైతులువ్యాపారులులక్షలరూపాయలునష్టపోకుండాఉండవచ్చు.జాగ్రత్తగాఉండండిడబ్బులు చెల్లించేముందుపూర్తిగాధృవీకరించుకోండి.

# వెలిదండలో ఘనంగా పాఠశాల క్రీడా పోటీలు - విశేష సేవలందిస్తున్న ఆశా వర్కర్లు

**గరిడేపల్లి: సెప్టెంబర్2: మీడియా టుడే:**



గరిడేపల్లి మండల పరిధిలోని వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య ఎంపికలు (2026) వైభవంగా ప్రారంభమయ్యాయి. 14 ఏళ్లు, 17 ఏళ్ల లోపు బాలురు, బాలికలకు చెడుగుడు (కబడ్డీ), ఖో-ఖో పోటీలను నిర్వహించారు.?ఈ క్రీడా వేడుకల్లో స్థానిక ఆశా వర్కర్లు చన్నగాని సుజాత, ములకలపల్లి శ్రీలతతమ విధులను ఎంతో నిష్టతో, అంకితభావంతో నిర్వహిస్తున్నారు. మైదానంలో విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఎదురైనా తక్షణమే స్పందిస్తూ, ఎండను సైతం లెక్కచేయకుండా కష్టపడి సేవలందిస్తున్నారు. క్రీడలు ప్రశాంతంగా, విజయవంతంగా సాగడంలో వీరి బాధ్యతాయుతమైన పాత్రను పలువురు అభినందించారు.

# నేలకొండపల్లిలోఘనంగావైయస్ ఆర్17వ వర్ధంతి వేడుకలు



**నేలకొండపల్లి సెప్టెంబర్ 2 మీడియా టుడే ప్రతినిధి**
ఉమ్మడి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని నేలకొండపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. గురువారంనేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసు లో నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుకొడాలి గోవిందరావు అధ్యక్షతనలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు.జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడుబొడ్డుబొందయ్య. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగరాజు. కాంగ్రెస్ పార్టీ నాయకుడుజెర్రిపోతల సత్యనారాయణ.నెల్లూరు భద్రయ్య. షేక్ మదర్ సాబ్. మామిడి వెంకన్న. వంగవీటి నాగేశ్వరరావు. దోసపాటి శేఖర్. కన్నా రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# పేదల మనిషి వైయస్సార్

## - వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి



**కోదాడ, సెప్టెంబర్ 02 (మీడియా టుడే)-:**
కోదాడ మున్సిపాలిటీ పరిధిలో 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ మరియు కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు లు పాల్గొని వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ మహా జననేత అని, ప్రతి పేద ఇంటి గడపలో వైయస్సార్ ఉంటాడని ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రెండు రూపాయల కిలో బియ్యం, ఇలా అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినా చిరస్మరణీయుడు వైయస్సార్ అని కొనియాడారు,. ఈ కార్యక్రమంలో కొమరబండ మత్స్య సహకార సంఘ చైర్మన్ దేవపంగు వెంకటి, కాంగ్రెస్ నాయకులు కోసూరి బద్రి గౌడ్, కర్లపూడి బాలకృష్ణ, తమలపాకుల లక్ష్మీనారాయణ, రామకృష్ణ, దేవపంగ వెంకటి, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, దాసరి నరసయ్య, బాలస్వామి, డాక్టర్ శ్రీను, శంకర్, శ్రీకాంత్, చార్లీ, పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# భైరవవునిపల్లి గ్రామంలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు



**నేలకొండపల్లి సెప్టెంబర్ 2 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి మండల పరిధిలోనిభైరవునిపల్లి గ్రామంకోత్త కాలనీలో వైస్సార్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ అభిమానులు బచ్చలికూర వెంకటేశ్వర్లు అధ్వర్యంలో గురువారంఏర్పాటుచేసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపాక వెంకటేశ్వర్లు హాజరై విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూరాజకీయాలకు కుల,మతాలకుఅతీతంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించిన మహా నాయకుడువైఎస్రాజశేఖరరెడ్డి అనిఆయనపేర్కొన్నారు .అలాంటివారులేరుఇకముందుకూడారాబోరనిఆయనకొనియాడారు.ఈకార్యక్రమంలోపెద్దపాకనాగేశ్వరరావుపెద్దపాకముత్తయ్య.మాతంగి విరబాబు.పెద్దపాక బాబు. పెద్దపాక కొండల్. పెద్దపాకవెం కమ్మ.పెద్దపాకనాగరాజు. పెదపాకకోటయ్య.ె ఎద్దపాకవిజయరావు .చెరుకుపల్లివినయ్.అభిమానులుకార్యకర్తలుపాల్గొన్నారు అనంతరం పండ్లు పంపిణీ చేశారు.

# మంగాపురంతండ గ్రామములో స్మార్ట్ కార్డు పంపిణీలో నిర్లక్ష్యం

## ఖమ్మం జిల్లా గిరిజన సంఘం నాయకుడు భూక్య కృష్ణ

**నేలకొండపల్లి సెప్టెంబర్ 2 మీడియా టుడే ప్రతినిధి**




నేలకొండపల్లిమండలపరిధిలోని మంగాపురంతండ గ్రామ పంచాయతీకార్యదర్శి సర్పంచ్.డీలర్ లు గ్రామ ప్రజల కుసమయానికి వచ్చి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయకపోవడం వలన పేద ఎస్టీ గిరిజనులు రోజువారికూలీలకు ఇబ్బందిగమారినదని ఖమ్మం జిల్లా గిరిజన సంఘం నాయకుడు భూక్య కృష్ణ ఆరోపించారు. సంబంధిత అధికారులు సకాలంలో వచ్చి కార్డులు పంపిణీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్డుల పంపిణీ విషయమైసిబ్బందిని అడిగితేసంబంధితఅధికారులు రావటం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆయనఆవేదనవ్యక్తం చేశారుఇ లాఎన్నిరోజులపాటు ఇస్తారని అడిగితే రోజుకి50కార్డులు మాత్రమే ఇవ్వాలని ఉన్నదని గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆయన పేర్కొన్నారు. దీంతో గ్రామప్రజలకు తీవ్రఇబ్బంది పడుతున్నారనికార్డు పంపండి కార్యక్రమాన్ని తక్షణమే ఒక సమయాన్ని కేటాయించి ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని భూక్య కృష్ణ కోరారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## బాలాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 02 న్యూస్**



జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, ప్రజా నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు నేటికీ నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగిన ఆయన పాలనతో వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, బలింగని జంగయ్య, డివిజన్ అధ్యక్షుడు నీరుడు శ్రీరాములు, బాలాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి గేదె పొట్టలో గడ్డి బెయిలింగ్‌లో వాడే చైనా మాంజా

## - గడ్డిలో మాంజా వాడకం పశువులకు ప్రాణాంతకమే

## - ?డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్



**కోదాడ, సెప్టెంబర్ 02 (మీడియా టుడే)-:**
చింతలపాలెం మండలం వాజినేపల్లి గ్రామానికి చెందిన ఒక పాడి రైతు గేదె దూడకు జన్మనిచ్చిన పదిరోజుల్లోనే మేత మేయకుండా కడుపు ఉబ్బిపోయి అచేతనంగా మారడంతో కంగారుపడిన రైతు మెరుగైన వైద్యంకోసం కోదాడ ప్రాంతీయ పశు వైద్యశాలకు తరలించారు. గేదెను పరీక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య లక్షణాలను బట్టి వైద్యం చేసినా ఫలితం లేకపోగా పొట్ట ఉబ్బడం మరీ పెరగడంతో అత్యవసర శస్త్ర ద్వారా పొట్టను తెరవగా పొట్టలో సగానికి పైగా గ్యాస్ బైటకు వచ్చింది. పొట్టలో ఉన్న కసరు ఏమాత్రం తడిలేకుండా ఎటూ కదలకుండా గట్టిపడి బిగదీసుకోవడంతో లోపల వెతకగా వరి గడ్డి కట్టలు కట్టే యంత్రం ద్వారా వాడే చైనా మాంజా ఉండ చుట్టుకొని పొట్టలోపల అడ్డుపడడం గుర్తించి దారాన్ని తొలగించి, పొట్ట కదలికలకోసం బెల్లం , లిక్విడ్ పారాపిన్, నీరు కలిపి పొట్టలో వేసి కసరు లో కలిపి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు.అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ గతంలో గడ్డి మోపులకు వరి ఎంట్లు వాడేవారని ఆ తరువాత పురికొసలు లేదా జనప నారలు వాడేవారని ఆ కాలంలో పశువులకు ఎలాంటి ప్రమాదం వాటిల్ల లేదని అన్నారు. ఈ మధ్య కాలంలో బెయిలింగ్ మిషన్ ద్వారా గడ్డి కట్టలను కట్టడానికి చైనా మాంజా వాడుతున్నారని, ఇప్పుడా దారాన్ని గడ్డితో పాటు గేదె మింగడం తో అది లోపల అరగక బైటకు రాలేక పొట్టలోని కసరు తిరగకుండా అడ్డుపడి ప్రాణాలమీదకు వచ్చిందని అన్నారు భవిష్యత్ లో ఈ మాంజా వినియోగాన్ని గడ్డి కట్టలకు వినియోగాన్ని నిషేధించాలని లేని పక్షంలో లక్షల విలువైన పశువుల మృత్యువాతను ఆపలేమని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు శస్త్ర చికిత్సలో చిలుకూరు మండల పశు వైద్యాధికారి డా కొండేటి వీరారెడ్డి, నడిగూడెం మండలం సిరిపురం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా మాడుపల్లి రవికుమార్,ప్రాంతీయ పశువైద్యశాల వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది చంద్రకళ పాల్గొన్నారు.

# రిటైర్డ్ అయిన వెంటనే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ మంజూరు చేయాలి

**సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ వెంటనే అమలు చేయాలి.**

**రెండో పి ఆర్ సి వెంటనే అమలు చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ..**




**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 2):**
తెలంగాణ రాష్ట్ర ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో మంగళవారం పెన్షన్ విద్రోహ దినాన్ని ఉద్యోగులు విజయవంతంగా నిర్వహించారు. టి జి ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఐడి ఓఎస్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు భోజనం విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్) ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంటనే ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.అలాగే ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రెండో పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఆరు డియాలను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు సంబంధించిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్) పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి జి పది ఎస్ నాగర్ కర్నూల్ జిల్లా చైర్మన్ బావండ్ల వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సంక్షేమం పదవి విరమణ అనంతరం భద్రత కోసం (ఓ పి ఎస్) అమలతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టి జి ఎస్ అడిషనల్ సెక్రటరీ జనరల్ శ్రీధర్ శర్మ, కో-చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కౌశధికారి సర్ఫుద్దీన్ తో పాటు జైసి సభ్యులు వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## మంద మల్లమ్మ చౌరస్తాలో డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి

## చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 02 న్యూస్**
దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా మంద మల్లమ్మ చౌరస్తాలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు.60వ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, అలాగే 59వ డివిజన్ అధ్యక్షులు సిద్దాల శ్రీశైలం గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సిద్దాల దశరథ్ గారు, పైల శేఖర్ రెడ్డి గారు, జిల్లా కార్యదర్శి పల్లె పాండు గౌడ్ గారు, పోరెడ్డి భాస్కర్ రెడ్డి గారు, తుమ్మలపల్లి విజయవర్ధన్ రెడ్డి, కర్మన్‌ఘాట్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ కొంద్ర సంతోష్ కుమార్, మురళేష్ గౌడ్, కే. పరశురాం, కాలా కుమార్, వెంకటేష్, మీర్‌పేట్ సోషల్ మీడియా బాధ్యులు బావోజు సిద్ధేశ్వరాచారి, బి. సైదులు యాదవ్, కె. రాజేందర్, కుతాడి సుధాకర్, మనోహర్, రవీందర్, శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.వైఎస్సార్ ప్రజా సంక్షేమం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మీడియా టుడే
గురువారం, సెప్టెంబర్ 3, 2026

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న తుళ్ళ నరహరి గౌడ్ తండ్రికి పరామర్శ




**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 02 న్యూస్**

మహేశ్వరం నియోజకవర్గం, జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్‌లో ఉన్న చౌహాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్ళ నరహరి గౌడ్ తండ్రిని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరామర్శించారు .ఊపిరితిత్తుల సంబంధిత అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరంకుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కృష్ణంరాజు గౌడ్, సంరెడ్డి గోవింద్ రెడ్డితో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఘన నివాలి



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 02 న్యూస్**

దివంగత ముఖ్యమంత్రి, మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా కందుకూరు గ్రామంలో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్, మహేశ్వరం నియోజకవర్గం మహిళా జనరల్ సెక్రెటరీ అందుగల్ల ప్రభావతితో పాటు కందుకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ సేవలను, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు.

# ఘనంగా వైయస్సార్ 17వ వర్ధంతి వేడుకలు

**వైయస్సార్ చిత్రపటానికి నివాళులర్పించిన మండల అధ్యక్షులు భాస్కర్ రావు**



**భూపాలపల్లి/ గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 02**

మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవైసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భాస్కరరావు మాట్లాడుతూ.డాక్టర్ వైయస్సార్ ప్రజల సంక్షేమమే పరామావధిగా భావించి పేదలు,రైతులు, మహిళలు,విద్యార్థులు,వికలాంగులు,వృద్ధులు,వితంతువుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన మహానేత అని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతోపాటు విద్యుత్ బకాయిలను రద్దుచేసి వ్యవసాయ రంగానికి వైయస్సార్ కొత్త ఊపిరి పోసారని అన్నారు. ఆరోగ్యశ్రీ ఫీజు రియంబర్స్మెంట్ ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ కార్యక్రమాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని పేర్కొన్నారు. వికలాంగులు వితంతువులు వృద్ధులకు అండగా నిలిచి వారి జీవితాల్లో భరోసా నింపిన మహానేత అని కొనియాడారు.

# వీరంరాజు పల్లిలో ఘనంగా వైఎస్ఆర్ 17వ వర్ధంతి వేడుకలు



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 2):**

దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని బుధవారం నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలం వీరం రామాజీ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఎం. వెంకటయ్య మాట్లాడుతూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశాడని, మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో చిన్న పిల్లలకు ఉండే ఆపరేషన్ ఉచితంగా చేయాలని నిర్ణయించడం, రైతులకు ఉచిత కరెంటు, కేజీ టు పీజీ ఉచిత విద్య, పేదలకు ఇందిరమ్మ ఇల్లు, తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత వైద్యం, అలాంటి సంక్షేమ పథకాలు అమలు చేశారని వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పకుండా అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లాలయ్య గౌడ్, వార్డు సభ్యులు రాములు, పార్వతమ్మ, గణేష్, చల్లా భాస్కర్ రెడ్డి, నాగిరెడ్డి, ఎం. రాములు, ఎం.బాలస్వామి, ఎం.చంద్రయ్య, డి. వెంకటయ్య, జి.వెంకటయ్య గౌడ్, మాజీ వార్డు సభ్యులు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సంక్షేమ పాలన చిరస్మరణీయం

**డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**



**భూపాలపల్లి/ మీడియా టుడే సెప్టెంబర్ 2**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు.వైఎస్సార్ పాలనలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఖరీదైన వైద్య చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు 108 అంబులెన్స్ సేవలను, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలను ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు 104 వైద్య సేవలను బలోపేతం చేసిన ఘనత వైఎస్సార్ దేనని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం పావలా వడ్డీ రుణాలను అందించి స్వయం సహాయక సంఘాల మహిళలకు అండగా నిలిచారని, రైతుల కోసం ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి అనేక కార్యక్రమాలను చేపట్టి వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం అందించారని బట్టు కరుణాకర్ పేర్కొన్నారు.వైఎస్సార్ ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశాయి. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతగా వైఎస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు" అని అన్నారు.వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, పేదలు, రైతులు, మహిళలు, యువత బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ భువన సుందర్ చల్లూరు సమ్మయ్య వెంకీ మహేష్ యాదవ్ మాలతి జంపన్న పొనగంటి శీను సహదేవుడు అశోక్ మట్టెవడ సురేష్ చల్లా రేణుక శారద పుష్ప హైమద్ ఆఫీస్ గురజాల రవి అప్పం కిషన్ పొన్నగంటి శీను అప్పల శ్రీనివాస్ భాస్కర్ నాయక్ సరేష్ మోహన్ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, , ఎన్ ఎస్ యు ఐ అఖిల్ తిలక్ నాగరాజు అస్లాం శ్రీకాంత్ మరియు ఇతర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్ కి ఘన నివాళులర్పించారు

# ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లో వెంటనే విడుదల చేయాలి

**ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థుల ధర్నా**

**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 2):**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట బుధవారం అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు నాయకులు ధర్నా నిర్వహించారు. వెంటనే విడుదల చేయడంతో పాటు స్కాలర్షిప్లను తక్షణమే మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ ఫీజు రీయంబర్స్మెంట్ స్కాలర్షిప్ లు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువుపై ఈ పరిస్థితి ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయాలను పూర్తిగా చెల్లించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ నాయకులు కోరారు. విద్యార్థులు విద్యకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని, లేని పక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు, పెద్ద ఎత్తున పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.



# ప్రజా సమస్యలపై ఎస్పీ ప్రత్యేక దృష్టి

**- భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి వినతుల స్వీకరణ.లి - - కుటుంబ వివాదాలపై షీటీం సిబ్బందితో కౌన్సెలింగ్.**

**- బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచన.**



**భైంసా సెప్టెంబర్ 2 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపించేందుకు పోలీస్ శాఖ నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ఉపయోగకరంగా నిలుస్తోంది. ఇందులో భాగంగా బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు ఫిర్యాదుదారులు వివరించిన సమస్యలను ఎస్పీ జానకి షర్మిల ఓర్పుగా విని, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడారు. సమస్య స్వభావాన్ని బట్టి చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడానికి గ్రీవెన్స్ డే మంచి వేదికగా ఉపయోగపడుతోందని ఎస్పీ తెలిపారు.కుటుంబ వివాదాలపై కౌన్సెలింగ్గ్రీవెన్స్ డేకు వచ్చిన కొన్ని కుటుంబ వివాదాలపై షీ టీం సిబ్బంది ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఇరు వర్గాల సమస్యలను తెలుసుకుని, పరస్పర అవగాహనతో సమస్యలను పరిష్కరించుకునేలా కౌన్సెలింగ్ నిర్వహించారు. కుటుంబ సమస్యల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, సమస్యకు శాంతియుత పరిష్కారం లభించేలా కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించారు. భైంసాలోనే కౌన్సెలింగ్ సదుపాయం కల్పించడం పట్ల ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.గతంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమాల్లో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని కూడా జిల్లా ఎస్పీ సమీక్షించారు. ఆయా ఫిర్యాదులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాల వివరాలను సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ ఫిర్యాదులను కారణాలతో సహా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి, నిబంధనల ప్రకారం విచారణ చేపట్టాలని ఎస్పీ సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పోలీస్ శాఖపై ప్రజలకు మరింత నమ్మకం కలిగేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం లభిస్తోందని, సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ తగిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.

# కారులో గంజాయి తరలింపు.. భార్యాభర్తల అరెస్ట్

**- 40.560 కిలోల గంజాయి పట్టివేత**




**అశ్వాపురం,సెప్టెంబర్ 2(మీడియా టుడే):**

గంజాయి అక్రమ రవాణాపై అశ్వాపురం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. కారులో అక్రమంగా తరలిస్తున్న 40.560 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకుని భార్యాభర్తలను అరెస్ట్ చేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు అశ్వాపురం ఎస్ఐ రాజేష్ సిబ్బందితో కలిసి మంగళవారం గొల్లగూడెం శివారులోని సీతారాం కెనాల్ వంతెన వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఒడిశా రిజిస్ట్రేషన్‌తో ఉన్న టాటా నెక్సాన్ కారును తనిఖీ చేయగా, వెనుక డిక్కీలో దాచిన గంజాయి బయటపడింది.కారులో ఉన్న అరబిందో బిశ్వాస్ (33), సుప్రియ బిశ్వాస్ (26)ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఒడిశాలోని కలిమెల నుంచి గంజాయిని తీసుకుని షిర్డీకి తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై అశ్వాపురం ఇన్‌స్పెక్టర్ ఎల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న వ్యక్తులు, సరఫరా మార్గాలు, నెట్‌వర్క్‌పై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని,వివరాలను గోప్యంగా ఉంచుతామని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# క్రైస్తవ సోదరుల సంక్షేమానికి, చర్చిల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 2):**

క్రైస్తవ సోదరుల సంక్షేమానికి చర్చిల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని టిపిసిసి ఉపాధ్యాయులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు బుధవారం అచ్చంపేట పట్టణంలోని సాలెం ఎంబి చర్చ్ లో హాస్టల్ తో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మా ప్రభుత్వం క్రైస్తవ సోదరుల సంక్షేమానికి, చర్చిల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని,ఈ చర్చి ప్రాంగణంలో లేదా క్రిస్టియన్ కమ్యూనిటీకి సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే నా దృష్టికి తీసుకురండని, వెంటనే పరిష్కరించే బాధ్యత నాదని అన్నారు.చర్చి అభివృద్ధి పనులకు లేదా కమ్యూనిటీ హాల్ కు సంబంధించి ఎమ్మెల్యే ఫండ్ నుండి నా వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చా రు.అచ్చంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మీ ప్రత్యేక ప్రార్థనలలో నన్ను, మన నియోజకవర్గాన్ని గుర్తుంచుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో



అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, స్థానిక నాయకులు తదితరులు.

మీడియా టుడే
గురువారం, సెప్టెంబర్ 3, 2026

# నడిగూడెం మండలం కరివిరాల గ్రామవాసి శ్రీ అల్లాడి సత్యనారాయణకు గౌరవ డాక్టరేట్

## ప్రదానం చేసిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ



**నడిగూడెం సెప్టెంబర్ 02 (మీడియా టుడే)–:** సంఘ సేవ కార్యక్రమాలు సోషల్ సర్వీస్ లో, సమాజసేవలో అల్లాడి సత్యనారాయణ అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అందించిన గౌరవ డాక్టరేట్ను బొగ్గులకుంటలోని తెలంగాణ సరస్వత భవన్లో జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ వ్యవస్థాపకులు ఆకుల రమేష్, గూడూరు చెన్నారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ గ్రహీత, పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మరియు గూడెపుకుంట తండా ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తానుచేస్తున్న వృత్తికి న్యాయం చేస్తూ సంఘసేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ, సోషల్ సర్వీస్ లో సమాజానికి సేవ సేవ చేస్తున్నందుకు సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో మరింత అంకిత భావంతో సేవలందిస్తూ సమాజ అభివృద్ధికి పునరంకితం అవుతానని వెల్లడించారు. అనంతరం డాక్టరేట్ అవార్డు పొందిన శ్రీ అల్లాడి సత్యనారాయణని పి ఆర్ టి యు టి యస్ మండల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాసాని నాగేశ్వరరావు బత్తిని గోపి సీనియర్ నాయకులు సామినేని శ్రీనివాసరావు పొలూరి శ్రీనివాస రెడ్డి రణబోతు నర్సిరెడ్డి ఎరగాని వెంకన్న ఏడుకొండలు అంబేద్కర్ పరుశరామ్ పీర్ సాహెబ్ గ పిచ్చయ్య తదితర ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు ఆత్మీయులు స్నేహితులు తదితరులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు

# మున్సిపల్ కమిషనర్ తప్పుడు నివేదిక పై ముదిరాజ్ సంఘం నాయకుల ఆగ్రహం.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు బీసం ఆంజనేయులు.



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 2):** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కొల్లాపూర్ పట్టణంలో గల ముదిరాజ్ భవనం స్థలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెంబర్ 1111/1991 లోగల స్థలము బ్లాక్ 3, ప్లాట్ నెంబర్ 1 2 3 లలో 500 గజాలు భూమిని శ్రీ ఆదిత్య లక్ష్మణరావు నుండి కొల్లాపూర్ ముదిరాజ్ భవనం కొరకై కొనుగోలు చేయగా 2021 లో అగ్రవర్గాల ఆధిపత్యం కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి బీసీల మీద ఆధిపత్యం చెల్లాయిస్తూ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన భూమిపై తప్పుడు నివేదికలు తయారుచేసి ముదిరాజ్ భవన్ నిర్మాణాన్ని ధ్వంసం చేసి అట్టి స్థలాన్ని అగ్రవర్గాలకు చందే విధంగా సహకరించిన మున్సిపల్ కమిషనర్, కోర్ట్ కేసుల ద్వారా కాలయాపన చేస్తూ బీసీ సామాజిక వర్గమైన ముదిరాజ్ భవనాన్ని అడ్డుకోవడం జరిగిందని ఈ విషయంపై తెలంగాణ రాజ్యాధికారుల పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు బీసం ఆంజనేయులు మరియు ఉపాధ్యక్షులు నాగరాజు,మైనార్టీ నియోజకవర్గ ఇన్చార్జి షేక్షావలి,పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు నిరంజన్ ఆధ్వర్యంలో కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ కి ముదిరాజ్ భవనం యొక్క డాక్యుమెంట్ నెంబర్ 1111/1991 బ్లాక్ నెంబర్ 3, యొక్క లొకేషన్ ను, డాక్యుమెంటులో పొందుపరిచిన విధంగా హద్దుల స్థలాన్ని చూపించాల్సిందిగా బీసం ఆంజనేయులు అధ్యక్షులు కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు.

# గణేష్ ఉత్సవాల్లో సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ - అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ.

## - ఆలోచించి క్లిక్ చేయండి.. సురక్షితంగా ఉండండి.జిల్లా ఎస్పీ..






**నిర్మల్ సెప్టెంబర్ 2 మీడియా టుడే జిల్లా ప్రతినిధి** రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ సూచించారు. గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన సైబర్ పట్ల జాగ్రత్తగా ఉండండి గణేశుడు మనకు నేర్పే పాఠాలు' అనే అవగాహన పోస్టర్‌ను బుధవారం జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు.గణేష్ ఉత్సవాల సమయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరడంతో పాటు సామాజిక మాధ్యమాల వినియోగం కూడా పెరిగే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను లక్ష్యంగా చేసుకొని వివిధ రకాల ఆన్‌లైన్ మోసాలకు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఒకసారి వినియోగించే రహస్య సంకేతాలు (ఓటీపీ), వ్యక్తిగత సమాచారాన్ని గుర్తుతెలియని వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని ఎస్పీ సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే అనుమానాస్పద సందేశాలు, వెబ్ లింకులు, మొబైల్ అనువర్తనాలు, నకిలీ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా విరాళాల పేరుతో సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యర్థనలను పరిశీలించకుండా నమ్మవద్దని సూచించారు. నకిలీ ఖాతాలు, నకిలీ క్యూఆర్ సంకేతాలు, అనుమానాస్పద చెల్లింపు లింకులు, నకిలీ ఆన్‌లైన్ ఆఫర్ల ద్వారా ప్రజలను మోసం చేసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు.సైబర్ నేరాల నివారణలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా గణేష్ మండపాల వద్ద, కళాశాలలు, విద్యాసంస్థల్లో ప్రజలు, యువతకు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని సూచించారు.ఆన్‌లైన్‌లో వచ్చే ప్రతి సందేశాన్ని నిజమని నమ్మకుండా, దాని విశ్వసనీయతను పరిశీలించిన తర్వాతే స్పందించాలని తెలిపారు. అత్యవసరమని, బహుమతి వచ్చిందని, ఖాతా నిలిచిపోతుందని, విరాళం చెల్లించాలని వంటి సందేశాలతో వచ్చే అనుమానాస్పద లింకులను తెరవకూడదని ఎస్పీ సూచించారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ నేరాల సహాయవాణికి ఫోన్ చేయాలని ఎస్పీ తెలిపారు. అలాగే జాతీయ సైబర్ నేరాల ఫిర్యాదు పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందించడం ద్వారా నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు.అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ ఆలోచించి క్లిక్ చేయండి.. సురక్షితంగా ఉండండి' అనే సందేశాన్ని గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపడుతోందని ఎస్పీ వివరించారు.ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, సైబర్ నేరాల విభాగం ఎస్ఐ ముత్యం, ఎస్ఐ శ్రావణి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు....

# పోలీసుల కార్డన్ సెర్చ్

## - అక్రమ గుడుంబా కేంద్రాల ధ్వంసం

## - చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు: డీఎస్పీ అరుణ్‌కుమార్



**భద్రాచలం, సెప్టెంబర్2(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు, భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్ పర్యవేక్షణలో దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామంలో పోలీసులు బుధవారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దుమ్ముగూడెం, చర్ల పోలీస్ స్టేషన్ల సిబ్బంది సంయుక్తంగా చేపట్టిన ఈ తనిఖీల్లో గ్రామంలోని పలు ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించారు.తనిఖీల్లో గుర్తించిన అక్రమ గుడుంబా తయారీ కేంద్రాలను పోలీసులు ధ్వంసం చేశారు.సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అక్రమ మద్యం, గుడుంబా తయారీ, విక్రయాలతో పాటు మాదకద్రవ్యాల అక్రమ రవాణా, సైబర్ నేరాలపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారించారు.ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్‌కుమార్ గ్రామస్థులతో మాట్లాడి ఎన్‌డీపీఎస్ నేరాలు, అక్రమ మద్యం, గుడుంబా తయారీ, విక్రయాలు, సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అదేవిధంగా గ్రామ యువతకు పోలీస్ ఉద్యోగ నియామక అవకాశాలపై అవగాహన కల్పించిన డీఎస్పీ, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పోలీస్ ఉద్యోగ శిక్షణను అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియామక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని యువతకు సూచించారు.ఈ ఆపరేషన్‌లో దుమ్ముగూడెం ఎస్‌హెచ్‌ఓ రాజువర్మ, చర్ల ఎస్‌హెచ్‌ఓ వెంకటప్పయ్య, ఎస్‌ఐలు నర్సిరెడ్డి, కేశవ్, శ్యాంప్రసాద్, జగన్మోహన్‌చారి, ఇరు పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# మీడియా టుడే కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు


మీడియా టుడే
ఇంట్లోకి ప్రవహిస్తున్న డ్రైనేజీ మురికి నీరు...
ఇబ్బంది పడుతున్న ప్రజలు...
పట్టించుకోని మున్సిపల్ అధికారులు
epaper.mediatodaydaily.in | 01 Aug, 2026 | Page: 15
For more details, visit epaper.mediatodaydaily.in



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: కీసర సర్కిల్ సెప్టెంబర్ 02** కీసర సర్కిల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేక ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారని మీడియా టుడే లో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మత్తుల పనులు ప్రారంభించారు. ఎన్నో రోజులుగా ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల వినతిని మీడియా ద్వారా స్పందించి డ్రైనేజీ పనులు చేపడుతున్న మున్సిపల్ అధికారులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలలో విశ్వాసం పెంచాలి

## జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఆనంద్



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 02** ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచడం, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో నాణ్యమైన వైద్యం అందుతోందనే భరోసా కల్పించడమే లక్ష్యంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.సాధారణ తనిఖీలకు భిన్నంగా, డా. ఆనంద్ అధికారి హోదాను పక్కనపెట్టి స్వయంగా వైద్యుడిగా రోగి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. రోగితో నేరుగా మాట్లాడి సమస్యను తెలుసుకుని, అవసరమైన వైద్య సలహాలు అందించడంతో పాటు తగిన మందులను సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెంచేందుకు ఈ చర్య ఒక ప్రత్యేక సందేశాన్ని అందించింది.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని రోగుల రిజిస్టర్లు, వైద్య రికార్డులు, మందుల నిల్వలు, సేవల నిర్వహణ తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి రోజువారీగా అందుతున్న సేవలను సమీక్షించారు. రికార్డుల నిర్వహణతో పాటు ప్రతి రోగికి సమయానికి, గౌరవంగా, నాణ్యమైన వైద్యం అందించాలని సూచించారు.

## కాంగ్రెస్ మోసపూరిత పాలనపై

# బిఆర్ యస్ సమర భేరి

## పిల్లుట్ల రఘు అన్న ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ.




**సూర్యాపేట / హుజూర్ నగర్, (మీడియా టుడే): సెప్టెంబర్ 02.** ఈ కార్యక్రమంలో భాగంగా హుజూర్ నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ నాయకులు శ్రీ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనను నిరసిస్తూ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడమే లక్ష్యంగా సమర భేరి కి పిలుపునిచ్చింది. బి ఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు శ్రీ గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల అనుసరాం సెప్టెంబర్ 2 నుండి 8 వరకు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో భాగంగా నేడు ఇందిర చౌరస్తాలో పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలు నెరవేరుస్తామని చెప్పి, 1000 రోజులు గడిచినా ఏ ఒక్క వర్గానికి న్యాయం జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతుల రుణాలు, మహిళల మహాలక్ష్మి పథకం, నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్, పెన్షన్ల పెంపు వంటి అనేక అంశాలలో ప్రజలను దగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ మోసపూరిత పాలనపై ప్రజల్లో చైతన్యం తేవడమే ధ్యేయంగా ఈ పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వం స్పందించి హామీలను నెరవేర్చే వరకు బి ఆర్ యస్ పార్టీ ప్రజాక్షేత్రంలోనే పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మరియు గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు.

# ఉమ్మడి ఆంధ్రప్రదేశ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 2):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం టి పి సి సి ఉపాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన దివంగా నేత వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో డాక్టర్ వైఎస్సార్ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేసుకున్నారు.రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేదలకు గృహ నిర్మాణం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచిన ప్రజానాయకుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

**ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో వైఫల్యంపై నిరసన**



మీడియా టుడే ప్రతినిధి, వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 2
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్లకార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశీలకలుగా మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగల రాకేష్ రెడ్డి హాజరై మాట్లాడారు. అధికారం కోసం అలవికాని హామీలిచ్చిన కాంగ్రెస్ హామీలు నెరవేర్చకపోగా పలు సంక్షేమ పథకాలను నీరుగార్చిందన్నారు. ఆరు గ్యారంటీలు ఇచ్చి 1000 రోజులు దాటినా హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం, వృద్ధులు, వితంతువులకు రూ. 4,000 పెన్షన్, రైతులు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు, విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ఇందిరమ్మ ఇళ్ల హామీ వంటి అంశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలన లో రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్, ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు. 100 తప్పులతో శిశుపాలుని తల తెగిపడినట్టు, 1000 రోజుల కాంగ్రెస్ విధ్వంస పాలనతో 420 అబద్ధాల కాంగ్రెస్ సర్కార్ కూలిపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో అండగా మానవత్వమే మన చేయూత

**తాల్లూరి వెంకటేశ్వర్లు కుటుంబానికి రూ.6 వేల ఆర్థిక సాయం**

ములుగు జిల్లా ఏటూరునాగారం రోయ్యూరు, సెప్టెంబర్02 (మీడియా టుడే)
ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న "మన చేయూత సంస్థ" మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. రోయ్యూరు గ్రామంలో గత పదేళ్లుగా "చెక్‌పోస్ట్ హోటల్" నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న తాల్లూరి వెంకటేశ్వర్లు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబానికి కొంతైనా ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో మన చేయూత సంస్థ ఆధ్వర్యంలో రూ. 6,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో తామూ భాగస్వాములమని తెలిపారు. కష్టకాలంలో చిన్న సహాయం కూడా బాధిత కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇస్తుందని, భవిష్యత్తులోనూ ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి సమ్మయ్య, తీగల క్రాంతి, అల్లంల రాజశేఖర్, అల్లంల చంటి, కుర్మ సతీష్, పూతల సుమన్, కొండగొర్ల దుర్గారావు, తాటిపెల్లి సమ్మయ్యతో పాటు సంస్థ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు. "మనిషికి మనిషే తోడు.. కష్టకాలంలో మన చేయూతే భరోసా" అనే నినాదంతో ముందుకు సాగుతున్న మన చేయూత సంస్థ సేవా కార్యక్రమం పట్ల గ్రామస్థులు అభినందనలు వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్న



కుటుంబానికి అండగా నిలిచిన సంస్థ సభ్యుల సేవా భావం పలువురి ప్రశంసలు అందుకుంది. తాల్లూరి వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మన చేయూత సంస్థ సభ్యులు ప్రార్థించారు

# ఏఎంసీచైర్మన్ గాసీతారాములు పదవిఉన్నట్టాలేనట్టా

**పదవీకాలంముగిసి3రోజులుఅవుతున్నా - రానిపొడిగింపుఉత్తర్వులు**

నేలకొండపల్లి సెప్టెంబర్ 2
మీడియా టుడే ప్రతినిధి



నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గత రెండు సంవత్సరాల క్రితం బాధ్యతలు స్వీకరించిన వెన్నపూసల సీతారా ములు పదవి ఉన్నట్టా లేనట్టా. వాస్తవానికి ఆయన పదవి ఆగస్టు 30తో ముగిసింది. సీతారాములుకి పదవీకాలం ముగిసి మూడు రోజులు కావస్తున్న నేటికీ పొడిగింపు ఉత్తర్వులురాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చైర్మన్గా పనిచేసిన ఇద్దరికి పదవీకాలం ముగింపుకో స్తున్నసమయంలో ప్రభుత్వం నుంచి పొడిగింపు ఉత్తర్వులు వచ్చాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి సంభాని చంద్రశేఖర్ రాష్ట్ర మంత్రిగా ఉన్న సమ యంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా కొనసాగు తున్నఎనికే జానకి రామయ్య .పదవీకాలం మూగియక ముందే పొడిగింపు ఉత్తర్వులు రావడంతో ఆయన రెండవ పర్యాయం కూడా చైర్మన్ గా కొనసాగారు. అనంతరం రాష్ట్ర మంత్రిగా రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి ఉన్న సమయంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉన్నం బ్రహ్మయ్యను నియమించారు. ఆయన సహితంపదవిలో కొనసాగు తుండగానే ప్రభుత్వం నుంచి తొలగింపు ఉత్తర్వులు వచ్చి రెండు పర్యాయాలు మార్కెట్ చైర్మన్ గా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కొనసాగుతుంది. రాష్ట్ర మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. కానీ వెన్నపూసల సీతారాములు కి పదవీకాలం ముగిసి మూడు రోజులుగా వస్తున్నా నేటికీ పొడిగింపు ఉత్తర్వులు రాలేదు. దీంతో సీతారాములుపదవిలో కొనసాగుతున్నట్టా లేనట్టా అనే విషయంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోనే రైతులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సందిగ్ధంలో పడ్డారు. సీతారాములుపదవి కాలాన్ని. నియోజకవర్గ శాసనసభ్యుడు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార. శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొడిగింపు ఉత్తర్వులు ఇస్తారో ఎవరో వేచి చూడాల్సి ఉంది.

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా**

**మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



ములుగు జిల్లా మంగపేట సెప్టెంబర్02(మీడియా టుడే)
పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 14 ల్యాప్‌టాప్‌లతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. ఉన్నత చదువులకు వెళ్లినప్పుడు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే వాటి వినియోగంపై అవగాహన పెంచుకో వాలన్నారు. విద్యార్థినులు కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు 14 ల్యాప్‌టాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కన్నాయిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యంలో పదో తరగతి వరకు చదివి, అనంతరం జవహర్‌నగర్‌లో ఇంటర్ విద్యను అభ్యసించిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పట్టుదలతో చదవాలని, పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులకు, విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాలయంలో భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, నీటి సరఫరా, ఇతర సౌకర్యాల గురించి మంత్రి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే సంకోచించకుండా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగలు లేదా రాత్రి వేళల్లో ఉపాధ్యాయులకు తెలియజేయకుండా ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. చదువుతోపాటు శారీరక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సమష్టిగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలంలో కూరగాయల పెంపకంపై అవగాహన పెంచుకోవడంతోపాటు జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. భవిష్యత్తులో తాము చదివిన విద్యాలయానికి తిరిగి వచ్చినప్పుడు, తాము నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదగడం చూసి ఆనందించేలా వాటిని సంరక్షించాలన్నారు. విద్యార్థినులందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జీసీడీఓ బుర్ర రజిత, మండల విద్యాశాఖ అధికారి మేనక, పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లుప్రజలనుమోసంచేసిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనపై ధర్నాలా

**నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడుకొడాలిగోవిందరావు**

నేలకొండపల్లి సెప్టెంబర్ 2 మీడియా టుడే ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో 10 ఏళ్లపాటు అధికారంలో ఉండి ప్రజలను పీల్చి పిప్పి చేసిన బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీప్రజా పాలనపై ధర్నాలు చేయటమాఅనినేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు కొడాలి గోవిందరావు తీవ్రంగా మండిపడ్డారు. గురువారం నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఈయన హామీలను అమలు చేస్తూ ముందుకు పోతుందని అలాంటి ప్రభుత్వంపై బిఆర్ ఎస్ పార్టీ నాయకులు



అవాకులు కవాకులు పేలటం మానుకోవాలని ఆయన చెప్పారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అప్పుల పాలయిందని. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం. రైతులకు బోనస్. రైతు రుణమాఫీ. 200 యూనిట్ల ఉచిత విద్యుత్. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వటం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ. ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు వంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన వెల్లడించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ఎన్ని ఇండ్లు ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. ఇకనైనా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అవాకులు చవాకులు పేలడం ధర్నాలు వంటి కార్యక్రమాలకు స్వస్తి పలకాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

**కొండ్రపోల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి**

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



మిర్యాలగూడ, సెప్టెంబర్ 2 (మీడియా టుడే):
దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండ్రపోల్ గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన మహానేత అని అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం వైఎస్ఆర్ చూపిన సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 2లక్షల 50 వేల LOC లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 02)
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కె.టి దొడ్డి మండల పరిధిలో పాగుంట గ్రామానికి చెందిన కురువ గురుస్వామి కూతురు రూపకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్షల 50 వేల రూపాయల మంజూరు లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ సర్పంచ్ వడ్డేకృష్ణ నాయకులు నవీన్ రెడ్డి నారాయణ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ వైఫల్యాలకు బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల లో భారీ నిరసన ర్యాలీ

**- కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో వైఫల్యం**

**స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.అంజనేయ గౌడ్**

**బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బిబాసు హనుమంతు నాయుడు**

**మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్.కేశవ్**



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 02 )
గద్వాల జిల్లా కేంద్రంలోని 1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై వారం రోజుల నిరసనలో భాగంగా నేడు ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు లను కృష్ణారెడ్డి బంగ్లా నుంచి ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేసి,420 అడుగుల భారీ ఫ్లెక్సీ తో ర్యాలీగా కృష్ణవేణి చౌక్ వద్దకు చేరుకొని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. 1000 రోజులు 33 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పరిపాలన సామాన్య ప్రజలకు నరకప్రాయంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన ప్రయోజనం శూన్యమని విమర్శించారు. మంత్రులు ఎమ్మెల్యేలు వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకుంటూ ప్రజా శ్రేయస్సును అభివృద్ధిని విస్మరిస్తున్నారని అన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను గుప్పించి గద్దెనెక్కిన వెంటనే తమ వాగ్దానాలను పాలకులు మరచిపోయారన్నారు. ప్రధాన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరితో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారుమాట తప్పడం, ప్రజలను మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు కాంగ్రెస్ వైఫ్యల్యాలను నిరసన రూపంలో ఎండగడతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలతో పాటు మేనిఫెస్టోలో పేర్కొన్న 420 హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామనరూ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల పద్మ వెంకటేశ్వర రెడ్డి సర్పంచులు సాకి డేవిడ్ సత్యాన్న తిమ్మప్ప కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్ కమ్మరి సునీత రాము లత రామకృష్ణ చిత్తరి మంజుల రాణి కిరణ్ చంటన్న ఎచీ= జగదీష్ గువ్వల గోపాల్ దుబన్న మోహన్ యాదవ్ నరసింహులు పటేల్ జనార్దన్ రెడ్డి కోటేష్ రాఘవేంద్ర రెడ్డి అంగడి బసవరాజ్ సూర్య గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణం వలపట్ల కాలనీలో శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 2):**
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని వలపట్ల కాలనీలో గల శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ స్థానిక ప్రజలు,నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి సామూహిక మరుగుదొడ్లు

**సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో భూమిపూజ**



**ఖానాపూర్ మండలం సెప్టెంబర్ 02,మీడియా టుడే.**
వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నూతనంగా నిర్మించనున్న సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్, ఎంపీడీవో, ఏపీవో, ఎంపీఓ పాల్గొని భూమిపూజ చేశారు. మార్కెట్ యార్డుకు నిత్యం వచ్చే రైతులు, వ్యాపారులు, హమాలీలు, ప్రజలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ యార్డులో మరుగుదొడ్ల సౌకర్యం లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నూతన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని చెప్పారు. నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో సహకరించాలని సర్పంచ్ కోరారు. సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయితే మార్కెట్ యార్డుకు వచ్చే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉపసర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, భూక్య స్రవంతి, తోటకూరి సంధ్య, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంకాపూర్ గ్రామంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 2 :**
ఉమ్మడి రాష్ట్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విద్య, వైద్యం కోసం ఎంతో కృషి చేశారని సీనియర్ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మార చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. మార చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీని యువ ప్రధాని చేయడమే లక్ష్యంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు. విద్య, వైద్యం, జలయజ్ఞం, 108,104 సర్వీస్ లు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయులు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుకారాం, ఏఎంసి డైరెక్టర్ అమృత్ రావ్, మాజీ ఎంపీటీసీ ఎంసీ గంగారెడ్డి, వార్డు సభ్యులు ముఖీం, కల్లం రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లేష్, గోపాల్, భూమేష్, స్వరూప్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఎన్నికల్లో అధికారులకు సన్మానం




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 2 :**
ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న ఎర్రపాటి శ్రీనివాస్ మంగళవారం జరిగిన నిజామాబాద్ జిల్లా పోలీస్ ఎన్నికలలో జిల్లా ప్రెసిడెంట్ గా మరియు యాసిర్ అరాఫత్ ఎస్సై వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా ఆర్మూర్ ఏసిపి ఆఫీసులో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీజ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబరు గా నియమితులైనారు వారిని ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గౌడ్ ఆర్మూర్ డివిజన్ పోలీస్ సిబ్బంది. అభినందించడం జరిగింది.

## ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామసభ

**మెటీరియల్ నిధులను గ్రామ యూనిట్‌గా ప్రకటించాలని తీర్మానం..**

**లైన్ డిపార్టుమెంట్ సమావేశాలకు ఈజీఎస్ సిబ్బంది హాజరు కావాలని నిర్ణయం**

**ఖానాపూర్ మండలం, సెప్టెంబరు 2,మీడియా టుడే**




వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వీబీ--జీ రామ్ జీ (వికసిత్ భారత్--గారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్--(గ్రామీణ్) చట్టం--2025 కింద బుధవారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచి దాసరి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గుర్తించారు. సర్పంచి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఏ స్థానంలో తీసుకొచ్చిన నూతన చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి 125 రోజుల పని కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజల పని హక్కుకు ఈ చట్టం భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. రెండు తీర్మానాలు: ఉపాధిహామీ పథకం ద్వారా వచ్చే మెటీరియల్ కాంపోనెంట్ నిధులను గ్రామ యూనిట్‌గా బహిరంగంగా ప్రకటించాలని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి నిర్వహించే లైన్ డిపార్టుమెంట్ సమావేశాలకు ఈజీఎస్ సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని మరో తీర్మానం చేసింది. పనుల గుర్తింపు: సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ప్లాంటేషన్, నర్సరీ పనులు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, గోడౌన్ల నిర్మాణం తదితర పనులను ఉపాధిహామీ పథకం కింద చేపట్టేందుకు గుర్తించారు. కార్యక్రమంలో ఏపీవో సునీత, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉపసర్పంచి ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, చలిగంటి మల్లికార్జున్, భూక్య స్రవంతి, ఆరిపా, తోటకూర సంధ్య, అజహార్, ఫీల్డ్ అసిస్టెంట్, ఈసీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 'గేట్' ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోండి

**గీతం విద్యార్థులకు గేట్ ఏరోస్పేస్ అకాడమీకి చెందిన అశోక్ నాయుడు సూచన**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 2 :**



ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (గేట్ ) శ్రేష్ఠతకు ముఖద్వారం వంటిదని, దానిలో ఉత్తీర్ణత సాధించడం ద్వారా విజయవంతమైన వృత్తికి అపార అవకాశాలను అందిపుచుకోవచ్చని గేట్ ఏరోస్పేస్ అకాడమీకి చెందిన అశోక్ నాయుడు అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ నాతి వేణుకుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ అక్తర్ ఖాన్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అశోక్ నాయుడు ప్రసంగిస్తూ, గేట్ ద్వారా ఏరోస్పేస్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు అందుబాటులో ఉన్న విస్తృత శ్రేణి ఉద్యోగ అవకాశాలను వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్ యూలు), రక్షణ సంస్థలు, పరిశోధనా సంస్థలు, ప్రైవేటు రంగంలో ఉన్న అవకాశాలను ప్రముఖంగా ప్రస్తావించారు. రక్షణ రంగంలోని వివిధ అవకాశాలను అశోక్ నాయుడు వివరిస్తూ, వాటిలో ఎయిర్ ఫోర్స్ కామన్ అడ్మిషన్ టెస్ట్ ( ఏ ఎఫ్ సి ఏ టి ), కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ( సీడీఎస్ ), షార్ట్ సర్వీస్ కమిషన్ ( ఎస్ ఎస్ సి ) టెక్నికల్, యూనివర్సిటీ ఎంట్రీ స్కీమ్( యు ఈ ఎస్ ), టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు ( టిజిసి ), ఎన్ సి సి ) ద్వారా ప్రవేశం వంటివి ఉన్నాయన్నారు. వీటితో పాటు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ( హెచ్ ఏ ఎల్ ), డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ( డి జి సి ఏ ) వంటి సంస్థలలోని ఉద్యోగావకాశాల గురించి కూడా తెలియజేశారు. అంతే కాకుండా, పరిశోధన, ఉన్నత విద్యలో ఉన్న అవకాశాలను అన్వేషించమని అశోక్ నాయుడు విద్యార్థులను ప్రోత్సహించారు. వాటిలో రక్షణ రంగ పరిశోధనా సంస్థ ( డి ఆర్ డి ఓ / డి ఆర్ డి ఎల్ )లో శాస్త్రవేత్తలుగా, భారత వైమానిక దళంలో టెక్నికల్ ఆఫీసర్లుగా, సీఎస్ఐఆర్ కింద జూనియర్ రీసెర్చ్ ఫెలోలుగా (జె ఆర్ ఎఫ్ ఎస్ ), ఐఐటీలు, ఐఐఎస్సీ వంటి ప్రముఖ సంస్థలలో పీజీ, పీహెచ్.డీ. వంటి కోర్సులలో చేరవచ్చని ఆయన తెలియజేశారు. లక్ష్యించిన దానిని ఏకాగ్రతతో సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అశోక్ నాయుడు విద్యార్థులకు ఉద్బోధించారు.

## గణేష్ ఉత్సవాల నిర్వహణకు పోలీసుల అవగాహన సదస్సు

**డీజేలకు అనుమతి లేదు**

**మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి**

**డీజే రహిత పటాన్‌చెరుగా తీర్చిదిద్దాలి: సీఐ రవీందర్**



**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 2 :**
గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని పటాన్‌చెరు సీఐ రవీందర్ గణేష్ ఉత్సవాల నిర్వాహ కులకు సూచించారు. రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాస్ సూచనల మేరకు బుధవారం సాయంత్రం పటాన్‌చెరులోని ముదిరాజ్ సంఘం భవన్‌లో గణేష్ మండపాల నిర్వాహకులతో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవాల నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ గత ఏడాది పోలీస్‌స్టేషన్ పరిధిలో 495 గణేష్ మండపాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుశాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన, ఉత్సవాలు, ఊరేగింపులు, నిమజ్జనం సందర్భంగా పోలీసుశాఖ సూచించిన నిబంధనలు, భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ప్రధాన రహదారులపై మండపాల ఏర్పాటుతో ట్రాఫిక్‌కు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని సీఐ రవీందర్ స్పష్టం చేశారు. ప్యాడ్ బ్యాండ్, మిక్సర్ తదితర అధిక శబ్ద పరికరాలు లేకుండా ఒక్క స్పీకర్‌తో నిర్వహించే మండపాలకు మాత్రమే నిబంధనల మేరకు అనుమతి ఇస్తున్నట్లు తెలిపారు. పటాన్‌చెరును డీజే రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు నిర్వాహకులు పోలీసుశాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 14వ తేదీ నుంచి గణేష్ విగ్రహాల నిమజ్జనం పూర్తయ్యే వరకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవసరమైన భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ భద్రత కల్పిస్తామని, ఉత్సవాల నిర్వాహకులు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. గణేష్ పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఐ రవీందర్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్సైలు మహేశ్వర్ రెడ్డి, వినోద్, అభిమాన్ సింగ్, పోలీసు సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన గణేష్ ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కోతుల్‌గాం అడవిలో కలకలం

**అస్థిపంజరం లభ్యం**

**- నాలుగు ఐదు నెలలుగా అటవీ ప్రాంతంలో సంచరించిన వ్యక్తిపై గ్రామస్థుల సమాచారం.**

**- పుర్రెతో పాటు రెండు, మూడు ఎముకలు లభ్యం.. శాస్త్రీయ పరీక్షలకు భద్రపరిచిన ఎస్సై.**

**- సర్పంచ్ భూమేష్ ఫిర్యాదుతో విచారణ చేపట్టిన ఎస్సై**




**భైంసా సెప్టెంబర్ 2 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
కోతుల్ గాం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తికి చెందిన అస్థిపం జరం బయటపడటం స్థానికంగా కలకలం రేపింది. అటవీ ప్రాంతంలో అస్థిపంజరం కనిపించడంతో స్థానికులు భైంసా పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై సుప్రియ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఎస్సై సుప్రియ వివరాల ప్రకారం అటవీ ప్రాంతంలో లభించిన అవశేషాల్లో పుర్రెతో పాటు రెండు, మూడు ఎముకలు మాత్రమే ఉన్నాయి. మృతుడి పూర్తి వివరాలు, వయస్సు, గుర్తింపు వంటి వివరాలు ప్రస్తుతానికి తెలియరాలేదు అని అస్థిపంజరం లభించిన ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆధారాలను సేకరించాము. స్థానిక గ్రామస్తులను విచారించగా గత నాలుగు నుంచి ఐదు నెలలుగా మానసిక స్థితి సరిగా లేని ఓ గుర్తుతెలియని వ్యక్తి అటవీ ప్రాంతంలో సంచరిస్తూ, అక్కడే నివసిస్తూ ఉండేవాడని తెలిపారు. అయితే లభించిన అస్థిపంజరం ఆ వ్యక్తిదేనా? లేదా మరెవరైనా వ్యక్తిదా? అనే విషయంపై దర్యాప్తు చేస్తున్నాము అని సంఘటనా స్థలంలో నిబంధనల ప్రకారం పంచనామా నిర్వహించి, అక్కడే మృతదేహ అవశేషాలకు సంబంధించి ప్రాథమిక వైద్య పరీక్షలు చేపట్టాము లభించిన ఎముకలను భద్రపరిచి, వాటిని శాస్త్రీయ పరీక్షలకు పంపేందుకు చర్యలు చేపట్టాము శాస్త్రీయ పరీక్షల నివేదికలు వచ్చిన అనంతరం మృతుడి గుర్తింపు, మృతికి గల కారణాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ భూమేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి అస్థిపంజరం ఎక్కడి నుంచి వచ్చింది, మృతుడు ఎవరు, అటవీ ప్రాంతంలోకి ఎలా వచ్చాడు, మృతికి గల కారణాలు ఏమిటనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నాము. మృతుడి కుటుంబ సభ్యులు లేదా బంధువుల ఆచూకీ లభిస్తే అస్థిపంజరం గుర్తింపునకు అవకాశం ఉంటుందని ఎస్సై తెలిపారు. శాస్త్రీయ పరీక్షలు, దర్యాప్తు పూర్తయిన అనంతరం ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది అని ప్రస్తుతం గుర్తుతెలియని మృతుడి వివరాలు, మృతికి గల కారణాలను నిర్ధారించేందుకు ఎస్సై అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని ప్రెస్ నోట్లో వెల్లడించారు.

## మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన నిందితుల రిమాండ్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 2 :**
మైనర్ బాలికను కిడ్నాప్ చేసిన ముగ్గురు నిందితులను పోలీసులు చాకచాక్యంగా పట్టుకుని రిమాండ్ చేసిన ఘటన పటాన్ చెరు పోలీసులు పరిధిలో జరిగింది. సైబరాబాద్ కమిషనరేట్ రామచంద్రాపురం డివిజన్ ఏసిపి వై శ్రీనివాస్ కుమార్ మీడియాకు వివరాలు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో మైనర్ బాలిక కుటుంబం నివాసం ఉంటుంది. అదే ప్రాంతానికి చెందిన మహమ్మద్ అలీ పాషా, వడ్డే రాజేష్ ముద్దం రాజులు మైనర్ బాలికతో పరిచయం పెంచుకున్నారు. మహమ్మద్ అలీ పాషా (24) గతంలో బాలికను ఒంటరిగా తీసుకెళ్లి అత్యాచారం చేయరా, తల్లిదండ్రులు పోక్సో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. గత నెల 30వ తేదీ అర్ధరాత్రి మైనర్ బాలికను ముగ్గురు నిందితులు కిడ్నాప్ చేస్తున్న క్రమంలో తల్లిదండ్రులు అడ్డుకున్నారు. ముగ్గురు నిందితులు తల్లిదండ్రులతో పాటు బాలిక సోదరిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచి బాలికను ఎత్తుకెళ్లినట్టు తెలిపారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు తెలిపారు. మహిళలు బాలికల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే కఠినమైన చట్టాలు అమలు చేస్తామని ఏసిపి హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐ రవీందర్, ఎస్సైలు మహేశ్వర్ రెడ్డి, వినోద్, ఆసిఫ్ అలీ, కానిస్టేబుళు పాల్గొన్నారు.

## డిజిటల్ మోసాల వలలో పడొద్దు

**- విద్యార్థులకు ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరిక**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 2 (మీడియా టుడే):**
సైబర్ నేరాలు రోజురోజుకూ కొత్త రూపాల్లో జరుగుతున్నందున విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచించారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం కళాశాలలో నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించడం, పోలీస్ లేదా ప్రభుత్వ అధికారులుగా పరిచయం చేసుకోవడం, పెట్టుబడులపై అధిక లాభాలు వస్తాయని నమ్మించడం, నకిలీ యాప్‌లు, లింకుల ద్వారా డబ్బులు కాజేయడం వంటి మోసాలు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు తమ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, వీడియోలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీ వంటి సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని సూచించారు. సోషల్ మీడియాలో పరిచయం లేని వ్యక్తులతో చాటింగ్ చేయడం, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వల్ల ఫొటో మార్ఫింగ్, ఆన్‌లైన్ వేధింపులు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. స్నేహితుల ఒత్తిడి లేదా సరదా కోసం డ్రగ్స్‌కు అలవాటు పడవద్దని, తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొని తమ ప్రతిభను పెంపొందించుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ.. సైబర్ నేరాలు, సోషల్ మీడియా, మాదకద్రవ్యాలు, పోక్సో, వ్యక్తిగత భద్రత తదితర అంశాలపై విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. యువత సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, సీఐ ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్ఐలు రమణారెడ్డి, జుబేదాబేగం, కళ్యాణి, రమాదేవి, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మీడియా టుడే
గురువారం, సెప్టెంబర్ 3, 2026

# జూటా పాలనకు కేరాఫ్ రేవంత్ సర్కారు

22ఏ భూముల సమస్యపై అసెంబ్లీని కదిలిస్తాం

అరచేతుల స్వర్గం చూపించి అందలమెక్కారు

హామీలు అమలు చేయమంటే మొహం చాటేస్తున్నారు..

420 హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ దారుణ వైఫల్యం..

100 రోజులన్నారు..1000 రోజులు అయ్యింది..

ఏడు రోజుల పోరు బాటను విజయవంతం చేయండి..

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

కాంగ్రెస్ 420 హామీల అమలుకు బీఆర్ఎస్ పోరుబాట..

తొలి రోజు ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీ..420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 2 :** 420 హామీల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించి అందలమెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్న.. హామీల అమలులో ఘోరంగా విఫలం కావడంతోపాటు.. విధ్వంస పాలన కొనసాగిస్తుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా పాలన నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల పోరుబాట కార్యక్రమంలో భాగంగా తొలి రోజు పటాన్ చెరు పట్టణంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృతంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎంజీ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఫ్లెక్సీ ప్రదర్శన, నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో పాలన సాగిస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. తొంభైవ దశకం నుంచి రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఇంత దారుణమైన, దరిద్రమైన పరిపాలనను తాను చూడలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీలను ప్రజలకు ఇచ్చిన మాటగా భావించి వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలో కూడా ప్రతి ప్రజా సమస్యపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. 22ఏ నిషేధిత జాబితాలో ఇలాంటి వివాదాలు లేని భూములను చేర్చడం ద్వారా ప్రజల ఆస్తులను అమ్ముకోలేని, కొనలేని పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే అన్నారు. 22ఏ పేరుతో ప్రజల ఆస్తులపై విధిస్తున్న ఆంక్షలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. 22ఏ భూముల సమస్యను అసెంబ్లీలో ప్రధాన అంశంగా లేవనెత్తి, బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. పేదలు, మహిళలు, విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలకు గతంలో అందిన సంక్షేమ పథకాలు ఇప్పుడు సక్రమంగా అందడం లేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి డివిజన్‌లో బీఆర్ఎస్ పోరు బాట కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును వివరించాలని సూచించారు. పార్టీ తరఫున పెద్ద సంఖ్యలో బకాయి హామీల కార్డులను సిద్ధం చేశామని, వాటిని నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు, వార్డులు, గ్రామాలకు తీసుకెళ్లి ప్రజలకు పంపిణీ చేయాలని నాయకులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదని.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ కాలేజీలో సైబర్ నేరాల అవగాహన సదస్సు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి మధు** అశ్వారావుపేట మండలంలోని వ్యవసాయ కళాశాల నందు ఈ రోజు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్వంచ ఖ్రూ శ్రీ ఆర్. సతీష్ కుమార్ గారు హాజరై విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఖ్రూ గారు మాట్లాడుతూ... ప్రస్తుతం సైబర్ నేరగాళు అమాయకులను మోసం చేయడానికి కొత్త పంథాలను అనుసరిస్తున్నారని తెలిపారు. 1. డిజిటల్ అరెస్ట్ స్కామ్: పోలీసులు, జదీ×, జుణ అధికారులమని వీడియో కాల్ చేసి భయపెట్టి డబ్బులు వసూలు చేయడం పూర్తిగా మోసం. పోలీసులు ఎప్పుడూ ఇలా వీడియో కాల్ లో అరెస్ట్ చేయరని స్పష్టం చేశారు. 2. పార్ట్ టైమ్ జాబ్ మోసాలు: ఇంట్లో ఉండి డబ్బులు సంపాదించవచ్చని ౹వశ్రీవస్త్రతీఖఎ, ఔప్తుఫ్రాాజూజూ లలో మెసేజ్ లు పెట్టి మొదట కొంత డబ్బు ఇచ్చి నమ్మించి ఆ తర్వాత పెద్ద మొత్తంలో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. 3. ఇన్వెస్ట్మెంట్ మోసాలు: తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందని నకిలీ ౹తీఖ౹ఆఆఅస్త్ర యాప్ ల ద్వారా మోసం చేస్తున్నారని, అధిక లాభాలు అంటే మోసమని గుర్తించాలని సూచించారు.- సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మోసాలతో ప్రజలను మోసం చేస్తున్నారని- అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని- ౫ూ, బ్యాంక్ వివరాలు, ఆధార్ వివరాలు ఎవరికీ చెప్పవద్దని- ఆన్‌లైన్ లోన్ యాప్స్, ౫ాశ మోసాలు, సోషల్ మీడియా బ్లాక్ మెయిలింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని- ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 కి కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ గారు అలాగే అశ్వారావుపేట జ× ్రా. ఛీఖస్త్రుతీఖయబ గారు మరియు ౫× ఎ. యయాతి రాజు, దేవ్ సింగ్ లు పాల్గొని విద్యార్థులకు సైబర్ భద్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల్లో సేవలు మెరుగుపర్చాలి

### జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను సాధించాలి: డీఎంహెచ్‌వో డా. బి. రాజారెడ్డి



**వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 02, మీడియా టుడే :** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజారెడ్డి సూచించారు. బుధవారం ధర్మారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం, గీసుకొండ మండలం లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చింతల్ సబ్‌సెంటర్, సంగెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ధర్మారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యాక్సినేషన్ రికార్డులను తనిఖీ చేసి చిన్నారులు, గర్భిణులకు నిర్దేశిత టీకాలు సకాలంలో అందించాలని సిబ్బందికి సూచించారు. సబ్‌సెంటర్ రికార్డులను సక్రమంగా నిర్వహించడం తోపాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా పనితీరు మెరుగుపర్చాలని ఆదేశించారు. అలాగే గీసుకొండ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలించిన అనంతరం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలను మరింత మెరుగుపర్చాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. పీహెచ్‌సీ పరిసరాలను మరోసారి పూర్తిగా శుభ్రం చేయించాలని వైద్యాధికారి డా. శౌర్య శరణ్యకు సూచించారు. అదే విధంగా చింతల్ సబ్‌సెంటర్‌లో ఇమ్యునైజేషన్ సెషన్‌ను పరిశీలించి వ్యాక్సినేషన్ ప్రక్రియ, రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. అర్హులైన ప్రతి చిన్నారి, గర్భిణీకి టీకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సంగెం పీహెచ్‌సీలో మాతా, శిశు ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎంహెచ్‌వో సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహిస్తూ సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులను ముందుగానే గుర్తించి అవసరమైన ఏఎన్‌సీ సేవలు అందించాలని, సురక్షిత ప్రసవాల కోసం ప్రభుత్వ వైద్య సంస్థలకు వచ్చేలా ఆశాలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ఐఈసీ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా ప్రతి ఆశా కార్యకర్త కనీసం పది మంది అనుమానితులను గుర్తించి సంబంధిత పరీక్షలు చేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా. వంశీకృష్ణ, డా. జి. నవీన్, హెచ్‌ఈవో సాంబయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి చెందిన ఎస్. వెంకటేశ్వర్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వో, హెచ్‌ఈవో సదానందం తదితర వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనాల కేసులో ఇద్దరు అరెస్టు

### రెండు ద్విచక్ర వాహనాలు, రూ.1,000 నగదు స్వాధీనం



**గీసుకొండ,మండలం సెప్టెంబర్ 02,మీడియా టుడే .** సిమెంట్ బ్రిక్స్ పరిశ్రమలో చోరీకి పాల్పడటంతోపాటు మిల్స్ కాలనీ, దుగ్గొండి పోలీస్‌స్టేషన్ పరిధుల్లో ద్విచక్ర వాహనాలను అపహరించిన ఇద్దరు యువకులను వరంగల్ జిల్లా గీసుకొండ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి హోండా షైన్, హోండా యాక్టివా ద్విచక్ర వాహనాలతోపాటు రూ. 1,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కాశిబుగ్గకు చెందిన సముద్రాల సురేష్ మచ్చాపూర్ గ్రామ శివారులో లక్ష్మీ గణపతి సిమెంట్ బ్రిక్స్ పరిశ్రమ నిర్వహిస్తున్నారు. ఆగస్టు 29న రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పరిశ్రమలోని ఓ గది తాళం పగులగొట్టి, సెల్ఫ్‌లో ఉంచిన రూ. 10 వేల నగదును అపహరించారు. దీనిపై బాధితుడి ఫిర్యాదుతో గీసుకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో బుధవారం ఊకల్ క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో మచ్చాపూర్ శివారులోని సిమెంట్ బ్రిక్స్ పరిశ్రమలో చోరీకి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. మరింత విచారణలో మిల్స్ కాలనీ, దుగ్గొండి పోలీస్‌స్టేషన్ పరిధుల్లో ద్విచక్ర వాహనాలను కూడా అపహరించినట్లు వెల్లడైంది. అరెస్టయిన నిందితులను శంభునిపేటకు చెందిన మహమ్మద్ సమీర్ (18), గిరిప్రసాద్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అజీమ్ (19)గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ కూలీలుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. వారి నుంచి హోండా షైన్ ద్విచక్ర వాహనం (టూ-03-జూా-8461), హోండా యాక్టివా స్కూటీ (టూ-03-జూా-4537), రూ. 1,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను బుధవారం న్యాయస్థానంలో హాజరుపర్చగా కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు గీసుకొండ సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

# ప్రభుత్వ బడుల్లో మత ప్రచారాలు చేపిస్తారా

**అమాయక చిన్నారులతో మత మార్పిడిని ప్రోత్సహిస్తారా**

**ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి తీవ్ర ఆగ్రహం -చిట్కుల్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ లో ఘటన**

**కలెక్టర్, ఉన్నతాధికారులకు తక్షణ విచారణ ఆదేశాలు**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 2 :** ప్రభుత్వ బడుల్లో మత ప్రచారాలు ఎలా ప్రోత్సహిస్తారు? విద్యార్థినిల పుస్తకాలతో పాటు ఇతర మతాలకు చెందిన పుస్తకాలు పాఠశాలలోకి ఎలా అనుమతిస్తారని ఎమ్మెల్సీ అంజిరెడ్డి అధికారుల తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం లోని చిట్కుల్ బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో పాఠశాలలో విద్యా సంస్థల నిబంధనలకు విరుద్ధంగా మత ప్రచారాలు, అనధికారిక కార్యకలాపాలు జరుగుతున్న విషయం ఆయన దృష్టికి రాగా... అధికారులపై మండిపడ్డారు.. పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న వసతులు, విద్యాబోధన తీరు మరియు మౌలిక సదుపాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన, విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి రుచి, శుచిని స్వయంగా ఆరా తీశారు. ?ఈ తనిఖీ సమయంలో పాఠశాలలో ఇతర మతాలకు సంబంధించిన పుస్తకాలు పెద్ద ఎత్తున లభించడం, ప్రతి ఆదివారం ప్రత్యేక మందిరం ఏర్పాటు చేసి మతపరమైన కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తించి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 28 ప్రకారం ప్రభుత్వ నిధులతో నడిచే విద్యాసంస్థల్లో, ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి మత ప్రచారాలు, ప్రార్థనలు నిర్వహించడానికి వీలేదని ఆయన స్పష్టం చేశారు. పవిత్రమైన విద్యా దేవాలయాలను ఇతర కార్యకలాపాలకు వేదికగా మారుస్తున్న తీరుపై మండిపడ్డారు. నిబంధనలను ఉల్లంఘించి మత ప్రచారానికి పాల్పడిన సంబంధిత ఉపాధ్యాయులు, సిబ్బందిపై వెంటనే సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ?ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ విజయేంద్ర జోషి, జోనల్ ఆఫీసర్ భీమయ్యలతో వెంటనే ఫోన్ లో మాట్లాడారు. పాఠశాలలో జరుగుతున్న అనధికార మతపరమైన కార్యకలాపాల వివరాలను వారికి వివరించి, తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ?ఈ సందర్భంగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అన్ని వసతుల కోసం యేటా ప్రతి విద్యార్థి మీద రూ. 1.8 లక్ష ల ఖర్చు చేస్తోందని ప్రభుత్వం కల్పిస్తోందని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. విద్యార్థులు కేవలం చదువుపైనే శ్రద్ధ పెట్టి పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, ఉపాధ్యాయులు, నాయకులు సుభాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు

### గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులను అభినందించిన చైర్మన్ డా. వేములపల్లి సుబ్బారావు



**నర్సంపేట పట్టణం సెప్టెంబర్ 02,మీడియా టుడే** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతులు సాధించిన వరంగల్ జిల్లా నర్సంపేట గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, వ్యవస్థాపకులు డా. వేములపల్లి సుబ్బారావు అభినందించారు. ఆగస్టు 29న మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో గీతాంజలి డిజి ప్రైమరీ స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. కబడ్డీ బాలుర విభాగంలో గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులు అభినయ్, హర్షవర్ధన్, శివ, రాహుల్, దీపక్, అభిదేవ్, యశ్వంత్, రితీష్, యోగినాయక్, యశ్వంత్ ప్రథమ బహుమతి సాధించారు. కబడ్డీ బాలికల విభాగంలో తన్మయి, గాయత్రి, హెలెన్, శ్వేశ్విక, మనస్విని, సాత్వికశ్రీ, రక్షిత, అక్షర, ఉషశ్రీ, అక్షిత విజేతలుగా నిలిచారు. త్రోబాల్ బాలికల విభాగంలో హర్షిత, అక్షర, సుష్మ, పావని, నైనిక, చంద్రకీర్తి, చానుశ్రీ, సౌమ్య, చిత్రాంజలి, విశ్విత, సిరిపాటిల్ ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా డా. వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో పాఠశాలలో విద్యతోపాటు క్రీడా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు క్రీడలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో తెలంగాణతోపాటు దేశానికి ప్రాతినిధ్యం వహించి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గీతాంజలి డిజి స్కూల్ ప్రిన్సిపాల్ జంగా సింహాద్రి, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్ ముదిరాజ్, వర్స అఖిల, ఉదయ్, దినేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# జోగులాంబ గద్వాల్ జిల్లా గ పట్టణంలోని 16వ వార్డు భీంనగర్‌లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు అగ్రహం



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 02)**

గద్వాల పట్టణంలోని 16వ వార్డు భీంనగర్ ఏరియాలో అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు తీవ్రరూపం దాల్చాయి. రోడ్లను,సందులను ఆక్రమించి ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక నివాసితులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.మున్సిపాలిటీకి సంబంధించిన 10% మరియు 5% భూములు ఆక్రమణకు గురి అవుతున్నాయని స్థానిక భీంనగర్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా 3 షెడ్లు నిర్మించి ప్రభుత్వ స్థలాన్ని,రోడ్డును ఆక్రమించుకున్నారని వార్డు ప్రజలు తెలిపారు మున్సిపల్ కమిషనర్ పరిశీలించినా స్పందన శూన్యం అన్నారు ఈ అక్రమ నిర్మాణాలపై స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు మున్సిపల్ కమిషనర్‌కు నేరుగా ఫిర్యాదు చేయడం జరిగిందన్ని కమిషనర్ స్వయంగా వచ్చి పరిశీలించి,ఇది 100% అక్రమ నిర్మాణమని వీటిని వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్ని కమిషనర్ హామీ ఇచ్చి దాదాపు 6 నెలలు గడిచినా మున్సిపల్ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రాక్టీసింగ్ హైస్కూల్,శివాలయం ముందు ఉన్న ప్రాంతాలతో పాటు పలువురు రిటైర్డ్ ఉద్యోగులు కూడా రోడ్లను రెవెన్యూ సందులను ఆక్రమించి కట్టడాలు, షెడ్లు, కార్ పార్కింగ్‌లు ఏర్పాటు చేస్తున్నారని గుర్తు చేశారు గద్వాల మున్సిపాలిటీలోనే అత్యధిక రెవెన్యూ తెచ్చిపెట్టే భీంనగర్ ప్రాంతంపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ అధికారులు,కలెక్టర్ స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని లేని పక్షంలో 16వ వార్డు ప్రజలు, కౌన్సిలర్ మద్దతుతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,
సెప్టెంబర్ 02:రామన్నపేట,ప్రతినిధి

రామన్నపేట,పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ విశ్రాంతిభవనందు ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.రైతు సంక్షేమం,పేదల అభ్యున్నతి,విద్య,వైద్య రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటే రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం చంద్రశేఖర్,కొమ్ము శేఖర్, మోటే మహేష్,నకరికంటి సుదర్శన్,మహమ్మద్ రిజ్వాన్, మీర్జా ఇనాయ తుల్లా బేగ్,మొహమ్మద్ కరీం,గొలుసుల ప్రసాద్, మేడి శంకరయ్య, మొహమ్మద్ మున్నన్, భైరబోయిన శీను తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు అండగా ఉంటాం

**బోయపల్లి బిక్షం తల్లి మృతి చాలా బాధాకరం**

**ఎస్.కె చాంద్‌టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు 02:రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బోయపల్లి బిక్షం తల్లి బోయపల్లి అక్కమ్మ అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్ కే ాంద్ బోయపల్లి బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి అక్కమ్మమృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు.అనంతరం మాట్లాడుతూ ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నోముల శంకర్ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి. లింగయ్య ఎండి ఇమామ్,గడ్డం యాదగిరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలి

**గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి**



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 02: రామన్నపేట,ప్రతినిధి**

రామన్నపేట మండలం కొమ్మయిగూడెం గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యులు బుర్ర శ్రీజ శ్రీశైలం,పెదనాన్న బుర్ర చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఓదార్చి 5000 రూపాయల ఆర్థిక సాయం చేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారేపల్లి మల్లారెడ్డి ఉప సర్పంచ్ ఉపసర్పంచ్ తిరుపల ఐలయ్య,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మోటే మారయ్య,1వ వార్డ్ సభ్యులు అశీబాల అశోక్,గోపగాని సహదేవ బాలగోని గణేష్,బాలగోని శంకర్,బాలగోని స్వామి, గోపగాని వీరస్వామి
ఆదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

**జిల్లా ఎస్పీ నరసింహ**




**సూర్యాపేట, సెప్టెంబర్ 2 (మీడియా టుడే):** పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలేంల గ్రామ సమీపంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో సామాజిక అంశాలు, సైబర్ జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు సామాజిక, మహిళా భద్రత, సైబర్ మోసాలు, లక్ష్య సాధనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విజయానికి నిరంతర కృషి, సాధన అవసరమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో స్థిరపడాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావంతో యువత ఏకాగ్రత, లక్ష్యాలను కోల్పోతు న్నారని, సాంకేతికతను మంచి కోసం వినియోగిం చుకోవాలని అన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు, బహుమతులు, లోన్లు, ఆన్‌లైన్ ఉద్యోగాలు, వ్యాపారాల పేరుతో సైబర్ మోసగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి వ్యక్తిగత, బ్యాంకు వివరాలు సేకరిస్తున్నారని పేర్కొన్నారు. అపరిచితులకు వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు ఇవ్వకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఇతరులను సైతం సైబర్ మోసాలపై చైతన్యవంతం చేయాలని కోరారు.మహిళల భద్రత కోసం పోలీస్ అక్క, షీ టీమ్స్, భరోసా సెంటర్ ద్వారా పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై అనిల్ రెడ్డి, షీ టీమ్స్ ఎస్సై నీలిమ, పోలీస్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**వెయ్యి రోజుల కాంగ్రెస్ సంక్షేమ పాలనపై నిరసన హాస్యాస్పదం**

**మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

సూర్యాపేట, సెప్టెంబర్ 2 (మీడియా టుడే)

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసనలు చేపట్టడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. బుధవారం తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు, విద్యార్థులకు పోషకాహారం, సీఎం సహాయనిధి ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు .రాష్ట్రంలో పెట్టుబడులు, ఐటీ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుం టోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని బీఆర్ఎస్ చేస్తున్న నిరసనలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీల అమలుపై ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని, ఏ అంశంపైనైనా మాట్లాడాలంటే అసెంబ్లీకి వచ్చి



మాట్లాడాలని వేణారెడ్డి సూచించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, ార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే కార్మికులకు శ్రీరామరక్ష



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 2 :**

పటాన్ చెరు నియోజకవర్గంలోని కోహన్స్ యూనియన్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎన్ రాజు ముదిరాజ్ మాట్లాడుతూ అతి తొందరగా చట్టపరంగా నాంపల్లిలోని లేబర్ కోర్టులో విజయం సాధించబోతున్నామన్నారు. అసిస్టెంట్ కమిషనర్ లేబర్ దగ్గర ఉన్నటువంటి కేసులు కూడా విజయం సాధించబోతున్నామని యూనియన్ నాయకులు, కార్మికులకు తెలియజేశారు. కార్మికులకు పర్మనెంట్ అయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామని చట్టపరంగా విజయం సాధిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టి సి ఆధ్వర్యంలోనే కార్మికులకు న్యాయం జరుగుతుందని కార్మికులు తెలుసుకొని పలు సంఘాల కార్మికులు గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ మినిమం వేజెస్ బోర్డ్ మెంబర్ ఎన్ రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కార్మికులు జాయిన్ అయ్యారు. ఈ సమావేశంలో ముఖ్య నాయకులు, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

**కోదాడ కాంగ్రెస్ నాయకులు**



**కోదాడ, సెప్టెంబర్ 02 (మీడియా టుడే)-:** స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ప్రమీల టవర్ ఎదురుగా ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు పట్టణ అధ్యక్షుడు వంటి పులి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు వైస్ చైర్మన్ మల్లేశ్వరి పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆరోగ్యశ్రీ,, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేశ్వరి, కాంగ్రెస్ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, తోట జ్యోతి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ అంబటికర్ర శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య ,గంధం యాదగిరి నంబూరి సూర్యం , దండా వీరభద్రం, గార్లపాటి వీరారెడ్డి ,సుందరి వెంకటేశ్వర్లు, పత్తిపాక జనార్ధన్ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ భాయ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్స్ తూణం కృష్ణ ,ఎస్కే షాబుద్దీన్ , గంధం బాలేంద్ర పాండు, కట్టేబోయిన శ్రీనివాస్ యాదవ్ ,మూడెం సైదుబాబు ,బాయ్ జాన్, ముస్తఫా ,మాతంగి శైలజ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**-మర్కుక్ విద్యాధికారి వెంకట రాములు**

**మార్కుక్ సెప్టెంబర్ 02,(మీడియా టుడే ) ;**

మర్కుక్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ఫిజికల్ డైరెక్టర్ రజిని ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకట్ రాములు హాజరయ్యారు.వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని,పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు.అనంతరం పిడి రజిని మాట్లాడుతూ ఈరోజు వాలీబాల్, ఎస్త్రశీ ఎస్త్రశీ రేపు కబడ్డీ, రన్నింగ్, లాంగ్ జంప్ క్రీడలను నిర్వహిస్తామన్నారు.అనంతరం క్రీడాకారులకు విలువైన సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం,శంకర్ రెడ్డి,వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ రెడ్డి, తుమ్మకుమార్, పి ఈ టి లు స్వామి శ్రీలతలు మరియువెంకటయ్య, బాల నర్సయ్య,మల్లేశం, ముత్తయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింలు,సర్పంచ్ లు ర్యాకం యాదగిరి,నరిగే సత్తమ్మ రమేష్,లు పాల్గొన్నారు.క్రీడా పోటీల నిర్వహణకు ఆర్థికంగా మాజీ జెడ్పిటీసీ ఎంబరి మంగమ్మ రామచంద్రం,మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల నర్సింలు,జిల్లా కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్,చేబర్తి సర్పంచ్ ర్యాకం యాదగిరి లకు పాఠశాల నిర్వహణాధి కారులు,ఉపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కళాకారుల గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తులు

**- డప్పు సతీష్**



**గరిడేపల్లి, సెప్టెంబర్ 2, మీడియా టుడే:**

రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జానపద కళాకారులకు గుర్తింపు కార్డులు జారీ చేసే కార్యక్రమం ప్రారంభమైందని డప్పు కళాకారుడు, సతీష్ మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అమరవరపు సతీష్ తెలిపారు. గురువారం ఆయన గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అర్హులైన జానపద కళాకారులందరూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన టి జి డి టి కల్చర్. కామ్ అని వెబ్సైట్ ద్వారా సంబంధిత పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అనంతరం ప్రతి కళాకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని జానపద కళాకారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సతీష్ కోరారు.

# కరువు,కాంగ్రెస్ పార్టీ రెండు కవల పిల్లలు

**సూర్యాపేట జిల్లాలో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉన్నా కూడా పని చేయని లిఫ్టులు**

**లిఫ్టుల ద్వారా చెరువులు నింపాలి బిజెపి మండల అధ్యక్షుడు పారెల్లి మహేష్**



**చిలుకూరు:- సెప్టెంబర్ 2 ( మీడియా టుడే)**

నాగార్జునసాగర్ ఎడమ కాల కింద ఉన్నటువంటి లిఫ్టులు నిర్వహణ లోపం, మరమ్మత్తులు లేక లిఫ్టులు పనిచేయట్లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి మాత్రం ఎయిర్ క్రాఫ్ట్ ద్వారా గాలి మోటార్లలో తిరిగే జిల్లా మంత్రి జిల్లాలో కరువు. కనీసం త్రాగునీరు, చెరువులను నింపడానికి కూడా లిఫ్టులు పనిచేయట్లేదని లెఫ్ట్ కెనాల్ తలాపనే పోతుందని నాట్లు పెట్టుకున్న రైతుల శ్రమ పెట్టుబడి బూడిదలో పోసిన పన్నీరు మాదిరి మొగ్గ దశలోనే వరి నాట్లు ఎండిపోతున్నవని కనీసం లిఫ్టుల ద్వారా చెరువులు నింపితే భూగర్భ జలాలు పెరిగి బోర్లయిన కొంచెం ఉపశమనాన్ని కలిగిస్తాయని లిఫ్ట్ మరమ్మత్తులు చేయించి మోటార్లను రన్నింగ్ లో పెట్టి విడతల వారిగా చెరువులు నింపాలి. రాష్ట్రవ్యాప్తంగా అరకొరగా వేసినటువంటి పంటలకు కనీసం నీరు అందించాలని లిఫ్ట్ ఇరిగేషన్ లిఫ్ట్ సదుపాయాలు ఉండి వాణిజ్య పంటల వేసిన వారికి కూడా నీటిని విడుదల చేయాలని అడవుల్లోకి మేతకు వెళ్లే మూగజీవాలకు కనీసం కాలువల ద్వారా తాగునీటిని విడుదల చేయాలని కోరుకుంటూ.కరువు మరియు కాంగ్రెస్ కవల పిల్లలని బిజెపి చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు మహేష్ అన్నారు

# నూతన సీఐ ఫణిందర్‌కు సన్మానం

**బీఆర్ఎస్ నాయకుల మర్యాదపూర్వక భేటీ**

**శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్ష**




**నెక్కొండ మండలం సెప్టెంబర్ 02,మీడియా టుడే .**
వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఫణిందర్‌ను బీఆర్ఎస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. నెక్కొండ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు, మాజీ ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, నెక్కొండ మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సంగని సూరయ్య, సీనియర్ నాయకుడు కొమ్ము రమేష్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, మాజీ జెడ్పీటీసీ లావుడ్య హరికిషన్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ వైస్ ఎంపీపీ దొనికేనా సారంగపాణి, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ బొల్లెబోయిన వీరస్వామి, మాజీ సర్పంచులు మాదాసు రవి, బల్ల వెంకన్న, మాజీ ఎంపీటీసీలు యాసం బాలకృష్ణ, బానోతు వ్యాగ్యనాయక్, బానోతు లింగ్యనాయక్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు కారింగుల సురేష్, ఐలయ్య, సొల్లేటి రవి, నవీన్‌కుమార్, బొల్లెపెల్లి శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీళ్ల బండలో ఘనంగా పోచమ్మ బోనాలు



**సిద్దిపేట మీడియా టుడే బ్యూరో**
అక్కన్నపేట మండలం మంచినీళ్ల బండ గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ కన్నుల పండుగగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు బోనాలు పసుపు కుంకుమలతో అలంకరించి వేపాకు రెమ్మలు చుట్టి దీపాలు వెలిగించి నెత్తిన పెట్టుకొని డప్పు సప్పుల మధ్య శివసత్తుల పూనకాలతో ర్యాలీగా తరలి వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు తమ పిల్లా పాపాలను పాడిపంటలను చల్లంగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేడ్ల కుమార్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ యూత్ నాయకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## పత్తి పంటలో అంతర పంటల సాగుపై అవగాహన




**మంథని, సెప్టెంబర్ 02 (మీడియా టుడే)**
మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో పత్తి పంటలో అంతర పంటల సాగు ,సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు అంజని మిశ్రా మాట్లాడుతూ పత్తి పంటలో అంతర పంటల సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, నేల వనరుల సమర్థ వినియోగం, పంటల వైవిధ్యం, చీడపీడల ఉధృతిని తగ్గించడంలో అంతర పంటల పాత్ర గురించి రైతులకు వివరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి డా. నవ్య మాట్లాడుతూ పత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ (ఐ పి ఎం ) పద్ధతుల ప్రాధాన్యతను వివరించారు. పంటను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ చీడ పీడలను ప్రారంభ దశలోనే గుర్తించడం, పసుపు, జిగురు, అట్టలు, ఫెరోమోన్ ట్రాప్స్ వంటి పద్ధతులను వినియోగించడం, జీవ నియంత్రణ పద్ధతులను పాటించడం ద్వారా పురుగుల ఉధృతిని నియంత్రించవచ్చని తెలిపారు.అవసరమైనప్పుడు మాత్రమే సిఫార్సు చేసిన పురుగుమందులను సరైన మోతాదులో వినియోగించాలని రైతులకు సూచించారు.కేవీకే శాస్త్రవేత్త వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎ ఈ ఓ లు), రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని పత్తి పంటలో చీడపీడల నివారణ, అంతర పంటల సాగు , సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై అవగాహన పొందారు. రైతులు శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా పత్తి పంటలో దిగుబడి పెంచడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని అధికారులు సూచించారు.

## పెన్షన్ లబ్ధిదారులకు 15వ తేదీ వరకు గడువు పెంపు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 2 :**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత పథకం కొత్త పెన్షన్ కొరకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకునే గడువును సెప్టెంబర్ 15వ తేదీ వరకు పెంచిందని ఈ విషయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు తెలిపారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గోనె లహరి రఘు మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయంలో ఇప్పటివరకు దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, పైలేరియా, డయాలసిస్, గీతా కార్మికుల వద్ద నుండి 850 కి పైగా దరఖాస్తులు స్వీకరించామని, మిగతా అర్హులైన వారు తొందరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో బిఆర్ఎస్ నిరసన





**మర్కుక్,,సెప్టెంబర్ 02, మీడియా టుడే**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ వైసీపీ బాల్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకాల కనకయ్య,మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తుమ్మల కనకయ్య,సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శి కవిత రామ్మోహన్ రెడ్డి,మండల బిఆర్ఎస్ సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున కలిసి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీలను 1000 రోజుల పాలనలో అమలు చేయలేదని ఆరోపిస్తూ,ప్రజలకు ఎంత బాకీ పడ్డారో లెక్కలతో కూడిన కరపత్రాలను పంచారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మహిళలకు నెలకు రూ.2500 హామీతో 33 నెలలకు రూ.82,500 బాకీ,వృద్ధులు,వితంతువులకు,బీడీకార్మికులకు పెన్షన్‌నెలకురూ.4000హామీతో33 నెలలకు రూ.66,000 బాకీ,దివ్యాంగులకు పెన్షన్‌నెలకు రూ.6000 హామీ33 నెలలకు రూ.66,000బాకీ కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్‌ఆడ బిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం బాకీ,ఈ విధంగా అనేక సంక్షేమ పథకాలు ఉన్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్ గౌడ్,సర్పంచ్ లు రాణి మల్లేశం,నరిగే సత్తమ్మ రమేష్,భవాని బాలకిషన్,శ్యామల ప్రవీణ్,భారతి శ్రీనివాస్,రామ్ రాజ్,కొండల్ రెడ్డి,బాల్ నరసయ్య,ఉపసర్పంచ్ లు సాయిని మహేష్,జుట్టు సుధాకర్,శ్రీకాంత్,మాజీ సర్పంచ్ అశోక్,నాగరాజు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక రంగంలో ఎదిగేందుకు ‘వీ హబ్’ ‘ర్యాంప్--ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం’ చక్కటి అవకాశం

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**




**వనపర్తి జిల్లా మీడియా టుడే**
**ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 2**
మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించి ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ సూచించారు. బుధవారం వనపర్తి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వ ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖ ఆధ్వర్యంలోని వి-హబ్ సౌజన్యంతో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ‘ర్యాంప్--ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం’పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖిమ్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక రంగంలో రాణించి ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా పారిశ్రామికవేత్తలు తమ వ్యాపారాలను మరింత విస్తరించుకునేందుకు ‘ర్యాంప్--ఉమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం’ చక్కటి అవకాశమని తెలిపారు. ప్రభుత్వాలు అందిస్తున్న శిక్షణ, రుణ సదుపాయాలు, మార్కెటింగ్ సహకారం, ఇతర ప్రోత్సాహకాలను వినియోగించుకొని తమ ఉత్పత్తులకు మంచి మార్కెట్ అవకాశాలను సృష్టించుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదప డతాయని పేర్కొన్నారు. వీ హబ్ సీనియర్ డైరెక్టర్ జాహీద్ అక్తర్ షేక్, డైరెక్టర్ ఊహ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు, కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త సహకారంతో ‘ర్యాంప్’ పథకం అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న సూక్ష్మ, చిన్న తరహా వ్యాపార సంస్థలను మరింత వేగంగా అభివృద్ధి చేయడం, వాటి సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఎంపికైన మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం, అవసరమైన సహకారం అందిస్తారని వివరించారు. జౌళి, ఆహార శుద్ధి, తయారీ, చేతివృత్తులు, హస్తకళలు తదితర రంగాల్లోని వ్యాపార సంస్థలకు ప్రోత్సాహం కల్పిస్తారని తెలిపారు.వ్యాపార నిర్వహణ నైపుణ్యాల పెంపు, ఉత్పత్తుల నాణ్యత మెరుగుదల, కొత్త ఉత్పత్తుల రూపకల్పన, బ్రాండింగ్, మార్కెటింగ్ వంటి అంశాల్లో అవసరమైన సహకారం అందిస్తారని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణ అనుసంధానం కల్పించడంతో పాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులతో వ్యక్తిగత మెంటరింగ్ అందించి మహిళల వ్యాపారాలను మరింత లాభదాయకంగా తీర్చిదిద్దేందుకు సహకరిస్తారని తెలిపారు.సదస్సులో స్థానిక మహిళ పారిశ్రామికవేత్తలకు సంబంధించిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందేందుకు ఆసక్తి చూపిన మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ రామ మహేశ్వర్, ఆర్ సెటి డైరెక్టర్ అనిల్, అడిషనల్ డి ఆర్ డి ఓ, సంబంధిత శాఖల అధికారులు, వి-హబ్ ప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళా పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: బీఆర్ఎస్

**బాలాపూర్‌లో భారీ నిరసన ర్యాలీ.. ప్రభుత్వ హామీలపై కౌశిక్‌రెడ్డి తీవ్ర విమర్శలు**

**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి) సెప్టెంబర్ 02 న్యూస్**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, ఇతర హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాలాపూర్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆరు గ్యారెంటీల అమలుపై నిరసన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో, మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బాలాపూర్ మండలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.బాలాపూర్ చౌరస్తాలోని విశాల్ మార్ట్ సమీపం నుంచి మండల కార్యాలయం వరకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పట్లోళ్ల యువకిశోరం కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక హామీలు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. హామీలను నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.న్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ఉందని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు.“ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ ఉద్యమం ఆగదు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం” అని ఆయన స్పష్టం చేశారు.ప్రజల సమస్యల విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీపడదని, ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆ పార్టీ నాయకులు తెలిపారు.




# ప్రతిభ పురస్కారం ప్రధానం చేసిన రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 2
వేల్పూర్ మండలం మోతే గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్ .ఎస్ .సి 2026 లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థినిలకు పటేరి శృతిక కు మొదటి బహుమతిగా రూపాయలు 15000, భీమ బ్లెస్సి, కలేరి విద్య,లకు రెండో బహుమతి కింద ఒక్కొక్కరికి 5000 రూ. మోతే గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ చిరంజీవులు ప్రతిభా పురస్కారాలను నగదు పారితోషకం అందజేసారు. అదేవిధంగా పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పొందిన ముగ్గురు విద్యార్థులు విజయ్, వర్షిని, కీర్తన లను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 6,7 సంవత్సరాలుగా మోతే పాఠశాలలో మొదటి రెండవ స్థానంలో నిలుస్తున్న విద్యార్థులకు 25 వేల రూపాయలను ప్రోత్సాహక బహుమతి కింద అందజేస్తున్నట్లు ఇది పిల్లలలో కొంత వరకు కాంపిటేషన్ పెంచడానికి మరియు వారికి ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని వారన్నారు. అంతేకాకుండా ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదని ప్రతిభకు పేద, ధనిక తేడా ఉండదని కష్టపడితే ఎంతటి ఉన్నత స్థాయికైనా ప్రతి ఒక్కరూ ఎదగవచ్చని అందుకొరకు విద్యార్థులు అందరూ కష్టమైన చదువులను ఇష్టంతో చదవాలని అప్పుడే వారి యొక్క ఉన్నత గమ్యాలను చేరుకుంటారని వారు ఉపదేశించారు. తాను చిన్నతనము నుండి పేదరికంలో ఉన్న విద్యపై ఉన్న మమకారంతో కసితో చదివి ఐఏఎస్ అయ్యానని తెలిపారు. మోతే పాఠశాలలో ఎంతో చక్కని కష్టపడే ఉపాధ్యాయులు ఉన్నందున విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలను అందివ్వాలని వారు కోరారు. సర్పంచ్ డోల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిరంజీవులు లాగా ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలను సాధించాలని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి వెన్నెముకలా ఉంటూ ప్రతినిత్యము పరితపించే చిరంజీవులు లాంటి వ్యక్తులు ఉన్న గ్రామంలో పనిచేయడం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరంజ్యోతి మండల విద్యాధికారి రేణుక, విడిసి స్పీకర్స్ కల్లా రాజేందర్, విఓ కమ్మరి భూదేవి, నర్సారెడ్డి, ఉపాధ్యాయులు మహేందర్, శ్రావణ, కవిత, సురేష్ కుమార్, సివి నరసింహారావు,వెంకట్ నర్సయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శేఖర్, గంగామణి విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ వర్ధంతి వేడుకలు



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వైయస్సార్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివర్ణించారు. ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వర్ధంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ మహానేత చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పేదలు రైతులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన మహానేతని కొనియాడారు. ఆ మహానేతను ఆదర్శంగా తీసుకొని ఆయన మార్గంలో పైనించినప్పుడే ఆయనకి మనం ఇచ్చే నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిపిసిసి నాయకులు శీలం ప్రతాపరెడ్డి ,ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి ,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అనుములు వెంకట కృష్ణారావు, మల్లెల లక్ష్మణరావు ,ఆత్మ కమిటీ డైరెక్టర్లు ,ఆత్మ కమిటీ కస్టర్లు, ఇన్చార్జీలు, కాంగ్రెస్ నాయకులు ,వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కోలూర్‌లో డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్

**తానూర్,సెప్టెంబర్ 02**




మండలంలోని కోలూర్ గ్రామంలో బుధవారం నూతన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు సర్పంచ్ బి.మాధవరావు చేతుల మీదుగా డిజిటల్ కార్డులను అందజేశారు. సంక్షేమ ఫలాలు పేదలందరికీ అందాలనే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ కార్డులు అందిస్తోందని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దత్తరెడ్డి, జీపీఓ నరేష్, డీలర్ శంకర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సురేష్ పటేల్, భూమ రెడ్డి, వార్డు సభ్యులు, కారోబారి నర్సారెడ్డి, వీవోఏ ముత్యం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తానూర్ మండలంలో ఘనంగా 'వికాసిత్ గ్రామ పంచాయతీ' మొదటి గ్రామసభలు




**?తానూర్,సెప్టెంబర్ 02(**
: మండల పరిధిలోని వడ్గాం, కోలూర్, హంగిర్గ, జవులా (బి), తోండాల తదితర గ్రామాల్లో వికాసిత్ భారత్ గ్యారెంటీ వీబీజీ రాంజీ పథకంలో భాగంగా మొదటి గ్రామసభలను ఘనంగా నిర్వహించారు. వికాసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక ( వీజీపీపీ)తయారీని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు,?జవులా (బి), కోలూర్,పలు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎంపీడీఓ శ్రీధర్ పాల్గొని మాట్లాడారు..?ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీధర్ మాట్లాడుతూ... "గ్రామాల సమగ్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పన ఎంతో కీలకం. ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్లడమే వికాసిత్ గ్రామ పంచాయతీ ముఖ్య ఉద్దేశం" అని పేర్కొన్నారు, పథకాల అమలు మరియు గ్రామాభివృద్ధి అంశాలపై గ్రామస్థులకు ఆయన విస్తృతంగా అవగాహన కల్పించారు,?ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఏపీఓ శివలింగయ్య, టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వేయి రోజుల పాలనపై ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మీడియా టుడే**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల వైఫల్యాలు, 1000 రోజుల విఫల పాలనను నిరసిస్తూ నిర్మల్ జిల్లా,ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని ఐబీ చౌరస్తా నుండి తెలంగాణ చౌక్ వరకు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొని 100 మీటర్ల 6 గ్యారెంటీ ల ప్లెక్సీ తో భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనపై,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ ల బాకీ కార్డ్ లను పట్టణంలోని షాప్ ల వద్దకు, ప్రజలకు పంపిణీ చేస్తూ వివరించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన 6గ్యారెంటీ లు 420 హామీలు ప్రజలకు ఇవ్వకుండా కాలయాపన చేస్తు ప్రజలను మోసం చేస్తున్నారని తెలంగాణ సర్కారు పై మండిపడ్డారు... కాళేశ్వరం లో నీళ్లు ఉన్న మోటార్ ఆన్ చేసి రైతులకు నీళ్ళందించని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని ధ్వజమెత్తారు... కల్యాణ లక్ష్మి లో భాగంగా తులం బంగారం,వికలాంగులకు 6 వేల పెన్షన్,నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇలా అనేక హామీలు ఇచ్చి మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వమని విరుచుకుపడ్డారు.అమలు చేయని కాంగ్రెస్ గ్యారెంటీ కార్డును గ్రామ గ్రామ న తిరిగి ప్రజలకు పంపిణీ చేసి నిరసనలు చేపడతామని అన్నారు.

# తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులకు అత్యవసర వైద్య సహాయం

## - జిల్లా కలెక్టర్

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 02)**



గద్వాల జిల్లాలో తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగులకు అత్యవసర వైద్య సహాయం పొందడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.వెన్నెముక సంబంధిత సమస్యలు, రక్త మార్పిడి అవసరమయ్యే పరిస్థితులు కండరాల క్షీణత సికిల్ సెల్ అనీమియా మంచానికే పరిమితమైన దివ్యాంగులు హీమోఫీలియా తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలతోబాధపడుతున్న అర్హత కలిగిన దివ్యాంగులు అత్యవసర వైద్య సహాయం, ఔషధాల కొనుగోలు ఎస్కార్ట్/అటెండెంట్ సహాయం ఇతర అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వ సహాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు ఫారాలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూమ్ నంబర్ +-33లో ఉన్న మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయం నుంచి పొందవచ్చని పేర్కొన్నారు.దరఖాస్తుతో పాటు సదరం సర్టిఫికెట్ కుల ధృవీకరణ పత్రం ఆదాయ ధృవీకరణ పత్రం రేషన్ కార్డు,ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు దరఖాస్తుదారుల వైద్య పరిస్థితిని సంబంధిత మెడికల్ బోర్డు ద్వారా మూల్యాంకనం చేయించడం జరుగుతుందని మెడికల్ బోర్డు నివేదిక ఆధారంగా అర్హత కలిగిన వారికి ఆర్థిక సహాయం,అత్యవసర వైద్య సహాయం,ఔషధాల కొనుగోలుకు ఎస్కార్ట్/అటెండెంట్ సహాయం తదితర అవసరమైన సహాయాన్ని మంజూరు చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హత కలిగిన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు.

# వైఎస్సార్ సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి దిక్సూచి

**సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ఇందిరమ్మ రాజ్యం: కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహీం**

**బిఔదత్పూర్ గ్రామంలో వైఎస్సార్ వర్ధంతి సభలో కాంగ్రెస్ శ్రేణుల శంఖారావం**

**మహానేత చారిత్రాత్మక పథకాలను స్మరించుకున్న నాయకులుబి**



**నాగల్‌గిద్ద, సెప్టెంబర్ 02**
:నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదరికం లేని సమాజమే ధ్యేయంగా విప్లవాత్మక పాలన సాగిస్తే.. నేడు అదే బాటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణలో ఇంద్రమ్మ రాజ్యాన్ని పునఃప్రతిష్ఠించి జనరంజక పాలన అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీం స్పష్టం చేశారు. నాగల్‌గిద్ద మండలం ఔదత్పూర్ గ్రామంలో వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్థులు అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహీం మాట్లాడుతూ.. వైఎస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు దేశ చరిత్రలోనే నిలిచిపోయాయన్నారు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీఇంబర్స్‌మెంట్‌తో పాటు పేదలకు నీడను ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, సాగునీటి రంగాన్ని మార్చేసిన జలయజ్ఞం, చేతివృత్తుల వారిని ఆదుకున్న అభయహస్తం పెన్షన్లు, మరియు మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపిన 4% రిజర్వేషన్లు వైఎస్సార్‌ను ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిపాయన్నారు.నాడు వైఎస్సార్ చూపిన అదే సంక్షేమ బాటలో నేడు సీఎం రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల ఏకకాల రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత గృహ జ్యోతి విద్యుత్, మరియు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లాంటి పథకాలతో పేదల ఇళ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ కవచంగా నిలిచిందని వివరించారు.ఈ సంక్షేమ ఫలాలను నాగల్‌గిద్ద మండలంలోని ప్రతీ ఇంటికీ చేర్చే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. ప్రజావ్యతిరేక శక్తులపై సైనికుల్లా పోరాడి, రాబోయే రోజుల్లో ఇక్కడ కాంగ్రెస్ జెండాను మరింత ఎత్తున ఎగరేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఔదత్పూర్ మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్, యూసఫ్ హోటల్, ఎస్సి అర్జున్ ధర్మా, నర్సగొండ, గణపతి తదితరులు తమ బలగంతో హాజరై వైఎస్సార్ ఆశయ సాధనకు, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి కట్టుబడి ఉంటామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు మరియు గ్రామ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేశారు.

# గెలుపే లక్ష్యంగా సాధన చేయాలి

## సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్02:**
క్రీడా పోటీల్లో గెలుపే లక్ష్యంగా క్రీడాకారులు సాధన చేయాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. బుధవారం రోజు మండల కేంద్రంలోని జఢ్స జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడ పోటీలను ఎంఈఓ గ్రేస్ కజియా రాణితో తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మండల స్థాయిలో విద్యార్థులు ఉత్తమ క్రీడ ప్రతిభను గుర్తించి జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించేలా కృషి చేస్తున్న పి ఈ టి లను ఆమె అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు చదువు తో పాటుగా క్రీడలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు. అనంతరం ఆట పోటీల్లో పాల్గొంటున్న వివిధ పాఠశాల ల విద్యార్థులకు ఆమె శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల స్కూలు ప్రిన్సిపాల్ భాను ప్రసాద్, హై స్కూల్ హెచ్ఎం హెచ్ఎం చంద్రమౌళి, పిఈటి లు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్ జీ(ఉపాధి హామీ) పథకం కింద గ్రామాల్లో నీటి వనరుల అభివృద్ధి పనులతో పాటు కూలీలకు నిరంతర ఉపాధి కల్పించాలి

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 2**



బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గోపాల్పేట్ మండలంలోని గోపాల్పేట్, మున్ననూరు గ్రామాల్లో వీబీజీ రామ్ జీ పథకం కింద చేపడుతున్న నీటి కుంట (ఫారం పాండ్) పనులను పరిశీలించారు. గ్రామాల్లో జరుగుతున్న ఫారం పాండ్ పనుల పురోగతిని అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఇప్పటివరకు చేపట్టిన పనులు, పురోగతి, కూలీల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో మంజూరైన వీబీజీ రామ్ జీ పనులను త్వరితగతిన గ్రౌండింగ్ చేసి పూర్తి చేసేలా లేబర్ మొబిలైజేషన్‌ను మరింత పెంచాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన కూలీలకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను చేపట్టాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ఫారం పాండ్ పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ, ఎంపీడీఓ, ఏపీఓ, వీబీజీ రామ్ జీ అధికారులు, గ్రామస్థులు, కూలీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల అందజేత

**మీడియా టుడే ప్రతినిధి**
**నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 2**



ఆర్మూర్ మున్సిపల్ పరిధి మామిడిపల్లిలో కౌన్సిలర్లు రవి గౌడ్, పోచంపాడు శ్రీనివాస్, భూపేందర్ లు స్మార్ట్ రేషన్ కార్డ్ లను లబ్ధిదారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం ఇవ్వని స్మార్ట్ రేషన్ కార్డులు మా కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందేలా చర్యలు ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. అంతకుముందు వారు ఎస్ ఐ ఆర్ 2 లో అభ్యంతరాలకు, సవరణకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ, నోటీసుల ప్రక్రియను వారు పరిశీలించారు. కావున అర్హులైన ఓటర్లు వచ్చి తమ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాపన్న స్ఫూర్తితోనే హక్కులను సాధించుకుందాం కేజీ కేఎస్

## జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 02:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం రోజు కొడకండ్ల మండల కేంద్రంలో కల్లుగీత కమిటీ హాల్లో కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మండల ప్రధాన కార్యదర్శి పనస శ్రీనివాస అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదం జరిగిన గీత కార్మికుల కుటుంబాలకు పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా 20 కోట్ల రూపాయలు బాధ్యతలకు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము 50 సంవత్సరాల నిండిన ప్రతి గీత కార్మికులందరికీ పెన్షన్ ఇవ్వాలని అన్నారు, ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా గీత కార్మికులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలి, అలాగే చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, నందనములోని నీరా తాటి ఈత ఉత్పత్తుల ప్రాజెక్టు వెంటనే ప్రారంభించాలని, పెన్షన్ 4వేలు, ఎక్స్‌గ్రేషియా 10, లక్షలకు పెంచాలని అన్నారు, జనగామ జిల్లా కేంద్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి గౌడ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సొసైటీలకు వ్యక్తిగతంగా గీత కార్మికులకు రుణాలు ఇవ్వాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా చేయుటకు అసెంబ్లీలో తీర్మానం చేసిన ప్రకారం వెంటనే గెజిట్ విడుదల చేయాలని కోరారు. గీత కార్మికులకు ప్రభుత్వం ఈనెల సెప్టెంబర్ 15వ వరకు పింఛన్ కోసం అవకాశం కల్పించింది 50 సంవత్సరాలు నిండిన పతి గీత కార్మికులు అప్లై చేసుకోవాలని కోరుతున్నాము.. ఈకార్యక్రమంలో కొడకండ్ల సర్పంచి మమత సతీష్, గౌడ్ ఎడ్యుకేషన్ మండల అధ్యక్షులు నర్మెట్ట శేఖర్ మండల గౌరవ అధ్యక్షులు జలగం సోమయ్య, జిల్లా నాయకులు పనస చంద్రమౌళి, సీనియర్ జర్నలిస్టు బాల్నే వెంకన్న, టిసిఎస్ అధ్యక్షులు బీసు సమ్మయ్య, మాజీ అధ్యక్షులు సమ్మయ్య, దండంపల్లి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తానూర్‌లో కాంగ్రెస్ కార్యవర్గ ఎన్నిక, వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**తానూర్, సెప్టెంబర్ 02**
మండల కేంద్రమైన తానూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు హెచ్. పుండ్లిక్ ఆధ్వర్యంలో బుధవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడంతో పాటు, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా జరిపారు,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు, ?అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కార్యకర్తలకు ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ మరియు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) అంశాలపై నాయకులు సవివరంగా అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోలూర్ లో ఘనంగా 'వికాసిత్ గ్రామ పంచాయతీ' మొదటి గ్రామసభ



**తానూర్:** మండల పరిధిలోని కోలూర్ గ్రామంలో 'వికాసిత్ భారత్ గ్యారెంటీ' (వీబీజీ) పథకంలో భాగంగా మొదటి గ్రామసభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. 'వికాసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళిక' (వీజీపీపీ) తయారీయే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.?ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి సరైన ప్రణాళికల రూపకల్పన ఎంతో కీలకమని అన్నారు. గ్రామస్థులందరూ భాగస్వాములై ఊరికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి, ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం పథకాల అమలు, గ్రామాభివృద్ధి అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.?ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవరావు, మాజీ సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ శీలాబాయి - సంజు, టీఏలు గంగాధర్, పోశెట్టి, పంచాయతీ కార్యదర్శి దత్తరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పోతన్న, కారోబారి నర్సారెడ్డి, వార్డు సభ్యుడు రషీద్, నాయకుడు అల్తాఫ్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి

## ఖమ్మం టౌన్ ఏసీపీ రమణ మూర్తి




**మీడియా టుడే ఖమ్మం(అర్బన్)**
ఖమ్మం : సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు,యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమేన్స్ డిగ్రీ కాలేజ్ లో సైబర్ జాగృతా దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ దదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు.సైబర్ క్రైమ్‌కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఇటీవల కాలంలో మహిళలు, పిల్లలను టార్గెట్ చేసుకుని సైబర్ నేరాలు పెరుగుతున్నా యన్నారు. ఇంటర్నెట్‌ను పరిమితికిమించి వాడకూడదని సూచించారు. సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు.ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. సైబర్ నేరగాళ్లు మాయ మాటలు చెప్తూ బహుమతులు వచ్చాయని, లాటరీ తగిలిందని, లోన్లు ఇస్తామని , ఇతరత్రా ఆశచూపి ఆన్‌లైన్ ద్వారా డబ్బులకు ఎర వేస్తారని, అటువంటి వ్యక్తులు పంపే మెసేజ్‌లకు స్పందించ రాదని తెలిపారు. టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రతి రోజూ కేటుగాళ్లు కొత్తపుంతలు తొక్కుతూ అమాయకుల నుంచి వేలు,లక్షలు, కోట్లు కాజేస్తున్నారు. ఇటీవల కాలంలో అన్ని ప్రాంతాల్లో డిజిటల్ అరెస్ట్ మోసాలు పెరిగిపోయాయని,ఈ డిజిటల్ అరెస్టు అనేది కూడా ఒక రకమైన సైబర్ మోసమని, ఇందులో కేటుగాళ్లు.. ప్రభుత్వ అధికారుల మాదిరిగా నటిస్తూ బురిడీ కొట్టిస్తారన్నారు.బాధితులను భయాందోళనలకు గురి చేసి అందినకాడికి దోచుకుని ఉడాయిస్తారని అన్నారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు మోహన్ బాబు, కరుణాకర్, బాలకృష్ణ, ఉస్మాన్ షరీఫ్ ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్దదగడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

### మార్పుకు తొలి అడుగు ఇక్కడి నుంచే.. కొల్లాపూర్‌లో ప్రభంజనం ఖాయం

### 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామన్నారు.. 1000 రోజులు దాటినా ఒక్క హామీకి దిక్కులేదు

**చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 2**
చిన్నంబావి: మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత గ్రామంలోనే కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామంలో అధికార కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రెండో వార్డు సభ్యులు కంచి జ్ఞానేశ్వరి--కరుణాకర్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రాముడు, పురేందర్, రమేష్, మునీశ్వర్, వెంకటేష్‌గౌడ్, సుల్తాన్, శివశంకర్ తదితరులు.



**సొంత గ్రామంలోనే తిరుగుబాటు.. ఇదే మార్పుకు సంకేతం**

ఈ సందర్భంగా బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి జూపల్లి సొంత గ్రామంలోనే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరడం ప్రజల్లో వస్తున్న మార్పునకు నిదర్శనమన్నారు.మార్పుకు తొలి అడుగు మంత్రి జూపల్లి సొంత గ్రామం పెద్దదగడ నుంచే పడింది. ఇది ఆరంభం మాత్రమే. రాబోయే రోజుల్లో కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇంకా పెద్ద ఎత్తున మార్పు చూస్తారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను నిశితంగా గమనిస్తున్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు" అని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు వంద రోజుల్లో అన్ని హామీలు అమలు చేస్తామని చెప్పారని, ఇప్పుడు వెయ్యి రోజులు దాటుతున్నా ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు చెప్పే పరిస్థితి లేదని విమర్శించారు."100 రోజుల్లో ఆదర్శ గ్రామం చేస్తానన్నారు.. 1000 రోజులు అయినా పట్టించుకోలేదు"మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల సమయంలో పెద్దదగడ గ్రామానికి ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు.సీసీ రోడ్లు, పక్కా ఇళ్లు ,, ఆలయ నిర్మాణం, బ్యాంకు, రైతు వేదికతో పాటు గ్రామన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మంత్రి హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు."ఎన్నికల ముందు మాటలు కోటలు దాటాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామం వైపు చూడటానికే తీరిక లేకుండా పోయింది. 100 రోజుల్లో చేస్తానన్న పనులకు 1000 రోజులు గడిచినా దిక్కులేదు. ఇదేనా ప్రజలకు ఇచ్చే గౌరవం?" అని ప్రశ్నించారు."మంత్రి గారూ.. రాజీనామా చేసి రండి"మంత్రి జూపల్లి కృష్ణారావుకు బీరం హర్షవర్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు."ప్రజాభిప్రాయంపై మీకు అంత నమ్మకం ఉంటే రాజీనామా చేసి ప్రజల ముందుకు రండి. మీతో పాటు హర్షవర్ధన్‌రెడ్డి కూడా ప్రజల ముందే ఉంటారు. ప్రజలు ఎవరిని కోరుకుంటున్నారో తేల్చుకుందాం. ప్రజల తీర్పును గౌరవించే ధైర్యం మీకుందా?" అని నిలదీశారు.ప్రజలను ఎక్కువ కాలం మోసం చేయలేరని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా వాస్తవాలను కప్పిపుచ్చలేరని అన్నారు.కరెంట్ ఎక్కడ? సాగునీరు ఎక్కడ? రైతుల గోడు వినరా?కాంగ్రెస్‌ప్రభుత్వంలో గ్రామల్లో విద్యుత్ సమస్య తీవ్రంగా మారిందని బీరం హర్షవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు."బీఆర్ఎస్‌ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు విద్యుత్ విషయంలో ఇబ్బందులు లేకుండా చూశాం. వందలాది ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, వైర్లు అందించి రైతులకు అండగా నిలిచాం. ఇప్పుడు రైతులు కరెంట్ కోసంఎదురుచూస్తున్నారు. సాగునీరు లేక పంటలు వేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. రైతు కన్నీరు ప్రభుత్వానికి కనిపించడం లేదా?" అని ప్రశ్నించారు.చిన్నంబావి మండలం వరి ధాన్యం ఉత్పత్తిలో కీలక ప్రాంతమని, అలాంటి ప్రాంతంలో రైతులు సాగునీరు, విద్యుత్ కోసం ఇబ్బందులు పడటం ప్రభుత్వవైఫల్యానికి నిదర్శనమన్నారు.ఆరు గ్యారంటీలు.. 420 హామీలు.. అమలైంది ఏది?కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, వందలాది హామీలపై బీరం హర్షవర్ధన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.ఆరు గ్యారంటీలు, 420 హామీలంటూ ప్రజల ముందుకు వచ్చారు. ఇప్పుడు ఒక్కో హామీని ప్రజలుఅడుగుతున్నారు. మూడేళ్లు దాటుతున్నా ఏ రంగంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో విజయం సాధించింది? రైతులు సంతోషంగా ఉన్నారా? మహిళలు సంతోషంగా ఉన్నారా? యువతకు ఉద్యోగాలు వచ్చాయా? గ్రామాలు అభివృద్ధి చెందాయా? ముందు వీటికి సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు.అక్రమ కేసులతో బీఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టలేరుప్రభుత్వాన్ని ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు."ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు.. ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపితే బెదిరింపులు.. ఇదేనా ప్రజాపాలన? బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే చూస్తూ ఊరుకోం. ఎవరెవరు వేధిస్తున్నారో అన్నింటినీ గుర్తుపెట్టుకుంటాం. సమయం వచ్చినప్పుడు ప్రజాస్వామ్య పద్ధతిలో తగిన సమాధానం చెబుతాం" అని హెచ్చరించారు."అబద్ధపు ప్రచారాలు ఆపండి"బీఆర్ఎస్ కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని హర్షవర్ధన్‌రెడ్డి మండిపడ్డారు.ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలకు తెలుసు. తప్పుడు ప్రచారం చేసేవాళ్లను ప్రజలు నమ్మే రోజులు పోయాయి. బీఆర్ఎస్ కార్యక్రమం విజయవంతమైతే ఓర్వలేక ఏదో ఒక ప్రచారం చేయడం కాంగ్రెస్‌కు అలవాటైంది. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. నేడు మీరు చేస్తున్న ప్రచారానికి రేపు ప్రజలే సమాధానం చెబుతారు" అన్నారు.పెద్దదగడలో మొదలైన మార్పు.. కొల్లాపూర్‌లో ప్రభంజనంపెద్దదగడ నుంచి ప్రారంభమైన రాజకీయ మార్పు రాబోయే రోజుల్లో కొల్లాపూర్ నియోజకవర్గమంతా విస్తరిస్తుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలకు హర్షవర్ధన్‌రెడ్డి స్వాగతం పలుకుతూ.. "గతాన్ని మర్చిపోయి అందరం ఒక్కటై గ్రామ అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం. పెద్దదగడ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాడతాం. రాబోయే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుంది. పెద్దదగడ నుంచి ప్రారంభమైన ఈ మార్పు కొల్లాపూర్‌లో కొత్త రాజకీయ అధ్యాయానికి నాంది అవుతుంది" అని అన్నారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసి, రైతులు, గ్రామీణ ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పెద్దదగడ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

**దళితులు పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని మరోసారి గెలిపించాలి.**

**పాలెంలో ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 2):**
పేదల సొంతింటి కల ను సహకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచిపూడి రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి లబ్ధిదారులతో మాట్లాడి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ను వివరించారు. పేదలు దళిత కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్ల పథకాన్ని అమలు చేస్తోందని, ఎమ్మెల్యే తెలిపారు. గతంలో దళితులకు సుబ్బయ్య ఇల్లు అందించిన తర్వాత ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాలెం గ్రామానికి రాష్ట్రస్థాయిలో మంచి పేరు గుర్తింపు ఉందని, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. పేదల సంక్షేమం గ్రామం అభివృద్ధి కోసం కాంగ్రెస్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు నిరంతరం కొనసాగాలంటే పార్టీకి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమణారావు మిద్దె రాము, వెంకటస్వామి, సర్పంచ్ రామకృష్ణ, గోవిందు, రామకృష్ణ, జయకృష్ణ, కృష్ణవేణి, నాగయ్య, కురుమయ్య, దశరథం, కురుమూర్తి, శంకర్, పర్సు తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ-సర్వేకు శ్రీకారం




**మణుగూరు ,సెప్టెంబర్ 2(మీడియా టుడే):**
సుమారు 90 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న భూముల రీ-సర్వే పైలట్ ప్రాజెక్ట్‌లో మణుగూరు మండలంలోని నాలుగు గ్రామాలు ఎంపికయ్యాయి.అన్నారం, అనంతారం, చిన్నరావిగూడెం, మల్లారం గ్రామాల్లో రీ-సర్వే ప్రక్రియను చేపట్టనున్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో భూముల సర్వేను పారదర్శకంగా పూర్తి చేసి, రైతులు, భూ యజమానులకు 'భూధార్' కార్డులు అందించనున్నట్లు తహసీల్దార్ నరేష్ తెలిపారు.రీ-సర్వే ద్వారా ప్రతి భూకమతానికి నిర్దిష్ట డిజిటల్ గుర్తింపు లభించడంతో పాటు భూ సరిహద్దు వివాదాలకు పరిష్కారం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంపై ఇప్పటికే గ్రామ సభల ద్వారా ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

# పేదల పెన్నిధి డాక్టర్ వైయస్సార్

## సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, సెప్టెంబర్ 02 (మీడియా టుడే)-:**
పేదల పెన్నిధి రైతు బాంధవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.బుధవారం నడిగూడెం మండల కేంద్రంలోని వైయస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్ తో కలిసి పూలమాల లేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ. పేదల సంక్షేమ ధ్యేయంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు అమలుతో పాటు రైతు బాంధవుడుగా నిలిచి రైతును రాజును చేసిన ఘనత డాక్టర్ వైఎస్ఆర్ కే దక్కుతుందని తెలిపారు.ఆయన ఆశయాల మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, వేణుగోపాలపురం సర్పంచ్ వేల్పుల సోమయ్య, తెల్లబల్లి ఉపసర్పంచ్ నలమాద వీరబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, చిల్లంచర్ల సత్యనారాయణ, నాగారపు రాము,లావూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ న్యాయ నిర్ణేత పరీక్షల్లో క్షత్రియ ఉపాధ్యాయుడు

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 2 :**
ఏకెఎఫ్ఐ జాతీయ న్యాయ నిర్ణేత పరీక్షలో నిజామాబాద్ జిల్లా క్షత్రియ స్కూల్ సిబిఎస్ఈ చేపూర్ కి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు సాయిలు ఉత్తీర్ణత నిజామాబాద్ హైదరాబాద్‌లో జూన్ 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించిన అమటియుఆర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏకెఎఫ్ఐ జాతీయ న్యాయ నిర్ణేత పరీక్షలో క్షత్రియ స్కూల్ సిబిఎస్ఈ చేపూర్ కి చెందిన సాయిలు కబడ్డీ కోచ్ ఉత్తీర్ణత సాధించారు. సాయిలు పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణత సాధించి జాతీయ స్థాయి కబడ్డీ న్యాయ నిర్ణేతగా అర్హత పొందారు. క్షత్రియ స్కూల్ సిబిఎస్ఈ చేపూర్ లో కబడ్డీ క్రీడలో కోచ్‌గా సేవలందిస్తూ, తాజాగా జాతీయ స్థాయి న్యాయ నిర్ణేతగా అర్హత సాధించడం పట్ల క్షత్రియ విద్యా సంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్, కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్, పాఠశాల ప్రిన్సిపాల్ డా. విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# పదోన్నతి పొందిన బీసీ డెవలప్‌మెంట్ అధికారిణి జి.జ్యోతి

### అభినందించిన కలెక్టర్ దివాకర.టిఎస్



**మీడియా టుడే ఖమ్మం(అర్బన్)**
ఖమ్మం జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తూ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన జి. జ్యోతి బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ దివాకర టి.ఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కను కలెక్టర్‌కు అందజేశారు. పదోన్నతి పొందిన జ్యోతికి కలెక్టర్ దివాకర టిఎస్ అభినందనలు తెలియజేసి,నూతన బాధ్యతల్లో మరింత సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

# వైఎస్సార్ సంక్షేమ పథకాలు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించే అధ్యాయం: డా. సత్యం శ్రీరంగం

### 17వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 02 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ బస్‌స్టాండ్ వద్ద ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు వైఎస్సార్ అని, ఆయన మరణించి 17 సంవత్సరాలు గడిచినా ప్రజల హృదయాల్లో ఆయన స్థానం చెరగలేదని అన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అధ్యాయమని పేర్కొన్నారు.పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించిన ఆరోగ్యశ్రీ, లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యకు భరోసా కల్పించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి, 108–104 అంబులెన్స్ సేవలు, వ్యవసాయ రుణమాఫీ వంటి పథకాలు వైఎస్సార్ దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. జీవితంలోని చివరి క్షణాల వరకు ప్రజా సంక్షేమం గురించే ఆలోచించిన మహానేత వైఎస్సార్ అని ఆయన పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలు, ప్రజా సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడు అరవింద్ రెడ్డి, ఖైత్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కలికోట శంకర్, సీనియర్ నాయకుడు కొప్పిశెట్టి దినేష్ కుమార్, బి–బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఫణి కుమార్, జహంగీర్, బచ్చు మల్లి, కల్పన, వాణి, సుజాత, యాదగిరి, జిబిన్, పిడికిటి గోపాల్ చౌదరి, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్సార్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సరళా రెడ్డికి అశ్రునివాళులు : డిఎస్పీ అరుణ్ కుమార్



**భద్రాచలం, సెప్టెంబర్2(మీడియా టుడే):**
ఇటీవల మృతి చెందిన సరళా రెడ్డికి భద్రాచలంలోని ఆమె స్వగృహంలో పలువురు ప్రముఖులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం సరళా రెడ్డి చిత్రపటానికి డీఎస్పీ అరుణ్ కుమార్ పుష్పాంజలి ఘటించి అశ్రునివాళులు అర్పించారు. అనంతరం సతీమణిని కోల్పోయిన టీవీ9 రిపోర్టర్ అనిల్ రెడ్డిని పరామర్శించి ధైర్యం చెప్పారు. సరళా రెడ్డి మంచితనం, ఆప్యాయతతో పలకరించే స్వభావం, ఇతరులకు సహాయం చేసే గుణం గురించి తెలుసుకున్నానని, బంధువులు, స్నేహితులతో కలివిడిగా ఉంటూ అందరి మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆమె జ్ఞాపకాలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని డీఎస్పీ పేర్కొన్నారు. ఆమె లేని లోటు తీర్చలేనిదని, అనిల్ రెడ్డి మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సరళా రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఆమె మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొంటూ అనిల్ రెడ్డిని ఓదార్చి మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు.

# గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టు డే సెప్టెంబర్ 2**
గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం దేవాలయ అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కాళేశ్వరం దేవాలయాన్ని సందర్శించి ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులతో పాటు సివిల్, స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లతో కలిసి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. మే పునర్నిర్మాణ పనులు పూర్తయ్యేలా అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రతి నెలా పూర్తి చేయాల్సిన పనులకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలు, టైమ్‌లైన్ రూపొందించుకొని,వాటి ప్రకారం పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత శాఖలఅధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.దేవాలయ నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దేవాలయనిర్మాణంలో నాణ్యమైన కృష్ణ శిలలను తెప్పించి అవసరమైన కార్వింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రాతి పనులను వేగవంతం చేసేందుకు ముగ్గురు కాంట్రాక్టర్లతో పనులు కొనసాగించాలని, సివిల్ నిర్మాణ పనులను కూడా సమాంతరంగా వేగవంతం చేయాలని సూచించారు. పురాతన నిర్మాణాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పునర్నిర్మాణ పనులు చేపట్టాలనికలెక్టం ఆదేశించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యత, నిర్మాణ నాణ్యత, భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొనిప్రతిపని నిపకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు.ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాలయ అధికారులు, కాంట్రాక్టర్లు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడుం రిష్కరించుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరంసమీక్ష నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ రమేష్, పీఆర్ ఈఈ విద్యాసాగర్,శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, దేవాలయ ఈఓ మహేష్,సివిల్,స్టోన్ వర్క్ కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో 18 ఖాళీల భర్తీ

### సెప్టెంబర్ 3 నుంచి 10 వరకు దరఖాస్తుల స్వీకరణ- జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి

**ములుగు జిల్లా సెప్టెంబర్02(మీడియా టుడే)**
ములుగు జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, బండారుపల్లిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో ఖాళీగా ఉన్న 18 పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ములుగు జిల్లా వాసులై ఉండాలని పేర్కొన్నారు. బండారుపల్లి ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహంలో ప్రధాన వంటమనిషి పోస్టు ఒకటి, వెంకటాపూర్ కస్తూరిబా విద్యాలయంలో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, సహాయ వంటమనిషి పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గోవిందరావుపేట కస్తూరిబా విద్యాలయంలో నైట్ వాచ్ వుమెన్, ప్రధాన వంటమనిషి, సహాయ వంటమనిషి పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయని పేర్కొన్నారు. ఏటూరునాగారం కస్తూరిబా విద్యాలయంలో సహాయ వంటమనిషి పోస్టు ఒకటి, మంగపేటలో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, సహాయ వంటమనిషి పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. కన్నాయిగూడెంలో డే వాచ్ వుమెన్, ప్రధాన వంటమనిషి, పారిశుద్ధ్య సిబ్బంది, సహాయ వంటమనిషి, ఏఎన్ఎం పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయని వివరించారు. వాజేడులో పారిశుద్ధ్య సిబ్బంది పోస్టు ఒకటి, వెంకటాపురంలో సహాయ వంటమనిషి పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని తెలిపారు.ఏఎన్ఎం పోస్టుకు ఇంటర్మీడియట్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఏఎన్ఎం శిక్షణ ధ్రువపత్రం కలిగి ఉండాలన్నారు. ప్రధాన వంటమనిషి పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు ఎక్కువ మందికి వంట చేసిన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. నైట్ వాచ్ వుమెన్, డే వాచ్ వుమెన్ పోస్టులకు పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, గుర్తింపు పొందిన భద్రతా సంస్థలో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. సహాయ వంటమనిషి, పారిశుద్ధ్య సిబ్బంది పోస్టులకు ఏడో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని వివరించారు.అభ్యర్థులు సెప్టెంబర్ 3 నుంచి 10వ తేదీ మధ్య సంబంధిత మండల కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఏఎన్ఎం పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మాత్రం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. దరఖాస్తుల స్వీకరణకు సెప్టెంబర్ 10వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉంటుందని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు బాలికల విద్యాభివృద్ధి అధికారి బి. రజితను 9666294715 నంబరులో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.

# మల్లెపల్లి గ్రామంలో 60 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

### ఎమ్మెల్యే : కుంభం అనిల్ కుమార్ రెడ్డి

#### మహిళా శక్తి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే : కుంభం



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 02**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో బుధవారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 60 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మల్లె పల్లి గ్రామంలో 40 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డ్రైన్, 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు పనులు పూర్తికావడంతో వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. అదే విధంగా 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న మహిళా శక్తి భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గరిసె రవి, వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకటపాపి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొలెపాక జానకి రాములు ఉప సర్పంచ్ మలుగ మాధవి–-వెంకటేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ జక్కజంగారెడ్డి, డైరెక్టర్లు, వలిగొండ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా సంఘాల అధ్యక్షులు మహిళా సంఘాల సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జోగులాంబ గద్వాల పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### ఎన్నికైన సభ్యులకు జిల్లా ఎస్పీ అభినందనలు



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 02)**
జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు,ఐపీఎస్ తెలిపారు.ఎన్నికల ప్రక్రియను సక్రమంగా పూర్తి చేసి నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ నూతన కార్యవర్గం లో అధ్యక్షుడిగా బి.రఘుపతి నాయుడు ఉపాద ్యక్షులుగా వి. ప్రదీప్ కుమార్, బి. చంద్రకాంత్, కార్యదర్శిగా టి. శేఖర్, జాయింట్ సెక్రటరీగా ఎ.వై.ప్రసాద్ ట్రెజరర్‌గా శివకుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి. భీమేష్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వై. జమ్మన్న, హనుమంతు కె. దివ్యవాణి, జి.నాగమణి బి.గజేంద్ర,డి. అంజనేయులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పోలీస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీఅభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,పోలీస్ అసోసియేషన్ సిబ్బంది సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఒక వేదికగా పనిచేయాలని అన్నారు. అధికారులు సిబ్బంది మధ్య పరస్పర సమన్వయం పెంపొందిస్తూ, ప్రతి ఒక్కరి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ప్రతి సిబ్బంది సంక్షేమం ముఖ్యమని,విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం అసోసియేషన్ చొరవ తీసుకోవాలని తెలిపారు. అదే సమయంలో పోలీస్ శాఖ క్రమశిక్షణ, ప్రతిష్టకు భంగం కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.సిబ్బంది సమస్యల పరిష్కారం, సంక్షేమం, ఐక్యత ప్రధాన లక్ష్యాలుగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని ఆశిస్తున్నామని జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ పేర్కొన్నారు నూతన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ సిబ్బందికి అధికారులకు మధ్య సమన్వయ వారధిగా నిలవాలని పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు.

# డ్రంక్ డ్రైవ్ కేసులో మూడు రోజుల జైలు

### రూ.1,000 జరిమానా విధించిన నర్సంపేట కోర్టు

#### మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవు: ఖానాపూర్ ఎస్సై

**ఖానాపూర్ మండలం సెప్టెంబర్ 02,మీడియా టుడే.**
డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి నర్సంపేట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించారు. కోర్టు ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఖానాపూర్ పోలీసులు అతడిని మహబూబాబాద్ జైలుకు తరలించారు. ఖానాపూర్ మండలం నాజీ తండాకు చెందిన కున్సోతు వెంకన్న (45) మంగళవారం రాత్రి పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డాడు. మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి, బుధవారం నర్సంపేట కోర్టులో హాజరుపరిచారు. విచారించిన మెజిస్ట్రేట్ మూడు రోజుల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో పోలీసులు వెంకన్నను మహబూబాబాద్ జైలుకు తరలించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని ఖానాపూర్ ఎస్సై రామ్ మోహన్ తెలిపారు.



మద్యం మత్తులో వాహనం నడిపి ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర పోలీసు సేవలను డయల్–100 ద్వారా అనవసరంగా వినియోగించినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వెంకన్న గతంలోనూ పలుమార్లు మద్యం సేవించి అర్ధరాత్రి సమయంలో డయల్–100కు పదేపదే ఫోన్ చేస్తూ పోలీసుల అత్యవసర సేవలను దుర్వినియోగం చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల వైఫల్యా పాలనపై అచ్చంపేట లో భారీ నిరసన ర్యాలీ




**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 2):**
బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గులాబీ దండు పెద్ద ఎత్తున కదిలింది.రేవంత్ ఇచ్చిన మోసపూరిత హామీలతో రూపొందించిన 420 మీటర్ల ప్లెక్సీ తో వినూత్న రీతిలో ర్యాలీ భారీ ర్యాలీ నిర్వహించారు.అడుగడుగున హర్షం వ్యక్తం చేస్తూ బి ఆర్ ఎస్ నిరసనకు మద్దతు పలికిన అచ్చంపేట పట్టణ ప్రజలు సంఘీభావం తెలిపారు.వద్దురా నాయనా ఈ కాంగ్రెస్ పాలన అంటూ నినాదాల తో అచ్చంపేట పట్టణం మార్ మ్రోగింది.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విజయవంతంగా నిరసన ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ భీమా,,పోకల మనోహర్,,నరసింహ గౌడ్ వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కి నివాళి



**కోస్గి మీడియా టుడే సెప్టెంబర్ 2**
నేడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ప్రజాసేవ, సంక్షేమ పాలన, రైతులు, పేదలు మరియు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేయడం ఆయనకు అందించే నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్,వేణుగోపాల స్వామి దేవాలయ చైర్మన్ కృష్ణమూర్తి, కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ ప్రెస్సింగ్ యూనిట్ స్థల పరిశీలన

**- ?త్వరలోనే అందుబాటులోకి ప్లాస్టిక్ ప్రెస్సింగ్ మెషిన్: డిపివో శ్రీనివాస్**

**-ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి: డీఆర్డీవో విజయలక్ష్మి**

**-?స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం**

**సారంగాపూర్, సెప్టెంబర్ 02 మీడియా టుడే :**



మండలంలోని జామ్ గ్రామంలో స్వచ్ఛ భారత్ మిషన్ -- ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులో భాగంగా రూ. 40.00 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ప్లాస్టిక్ ప్రెస్సింగ్ మెషిన్ యూనిట్ నిర్మాణ స్థలాన్ని బుధవారం జిల్లా పంచాయతీ అధికారి డిపివో శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల శాశ్వత పరిష్కారానికి మరియు వాటి పునర్వినియోగానికి ఈ యూనిట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని, యూనిట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జామ్ గ్రామ సర్పంచ్ కరిపే రవళి, ఉప సర్పంచ్ బింగి గంగాధర్, ఎంపీడీవో లక్ష్మీకాంత్, మండల పంచాయతీ అధికారి ఎంపీవో అజీజ్ ఖాన్, ఏపీవో మంజుల రెడ్డి, ఏపీఎం మాధురి, పంచాయతీ కార్యదర్శి, పరిసర గ్రామాల సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో లీఫ్ట్ పనులకు మరమ్మత్తులు చేయించి నీటిని విడుదల చేసిన సర్పంచ్ దున్న శ్రీనివాస్



**నడిగూడెం, సెప్టెంబర్ 02 (మీడియా టుడే)-** మండల పరిధిలోని సాగర్ ఎడమ కాలువ ఎల్.34 లిఫ్ట్ పంపులకు స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ సొంత డబ్బులతో మరమ్మతు చేపించి బుధవారం నడిగూడెం బస్టాండ్ సారంగయ్య చెరువులకు నీటిని విడుదల చేశారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తాగునీటి అవసరాల కొరకు చెరువులను నింపటానికి నీటిని విడుదల చేయడం జరిగిందని గ్రామంలో నీటి ఎదడి లేకుండా ఉంటుందన్నారు.ఉపసర్పంచ్ ఏలూగురి నాగరాజు వార్డు సభ్యులు దున్న లింగయ్య గుండు మహేందర్ కాసాని మాధవి గోపీనాథ్ సరస్వతి రాము రైతు గుండు పాపయ్య గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పల్లపు గోపాల్ కాసాని శివకృష్ణ తదితరులు ఉన్నారు

# విద్యార్థులు సైబర్ నేరాల నివారణలో భాగస్వాములు కావాలి

## డిసిఆర్బి డీఎస్పీ - బాలాజీ నాయక్



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 2**
తెలియని లింకులు క్లిక్ చేయొద్దు.. ఓటిపి పిన్ నెంబర్ పాస్వర్డ్లు ఎవరికీ చెప్పొద్దు ముఖం కనిపిస్తే నమ్మొద్దు.. వ్యక్తుల నిజమైన గుర్తింపును నిర్ధారించుకోండి ప్రతి విద్యార్థి సైబర్ అవగాహన కలిగి కుటుంబం, సమాజాన్ని అప్రమత్తం చేయాలి వినాయక చవితి సందర్భంగా సైబర్ భద్రత అవగాహన పోస్టర్ ఆవిష్కరణడిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయడంలో అవగాహనతో కూడిన జాగ్రత్తలే ప్రధాన ఆయుధాలని వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్ అన్నారు.వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ఆదేశాల మేరకు బుధవారం పెద్దమందడి మండలం మోజర్లలోని ప్రభుత్వ హార్టికల్చర్ కళాశాలలో డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్, సైబర్ క్రైమ్ ఎస్సై రవిప్రకాష్ పెద్దమందడి ఎస్ఐ జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో "సైబర్ జాగ్రత్త దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వినాయక చవితి పర్వది నాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా రూపొందించిన "వినాయకుడు మనకు నేర్పే సైబర్ జాగ్రత్తలు" అనే సైబర్ క్రైమ్ అవగాహన పోస్టర్ను డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్ ఆవిష్కరించారు. వినాయకుడి ప్రతిరూపం ద్వారా సైబర్ నేరాల పట్ల ప్రజలకు, ముఖ్యంగా యువతకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన ఈ అవగాహన పోస్టర్లోని సందేశాలను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా డీఎస్పీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. "సైబర్ ప్రపంచంలో అప్రమత్తతే రక్షణ. ఒక్క చిన్న నిర్లక్ష్యం భారీ ఆర్థిక నష్టానికి, వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి కారణమవుతుంది. ఆలోచించి క్లిక్ చేయండి.. జాగ్రత్తగా షేర్ చేయండి.. సురక్షితంగా ఉండండి" అని విద్యార్థులకు సూచించారు.ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త మార్గాలను అనుసరిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, ముఖ్యంగా విద్యార్థులు, యువత ఆన్లైన్ కార్యకలాపాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.విద్యార్థులు తప్పనిసరిగా పాటించాల్సిన సైబర్ జాగ్రత్తలు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్లను నమ్మి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను వెల్లడించవద్దు .అనుమానాస్పద లింకులు, వెబ్సైట్లు, మెసేజ్లను క్లిక్ చేసే ముందు వాటి నిజస్వరూపాన్ని నిర్ధారించుకోవాలి.తక్కువ సమయంలో అధిక లాభాలు, బహుమతులు, ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో వచ్చే ఆకర్షణీయమైన ఆఫర్లను నమ్మవద్దు ఓటిపి పిన్ నెంబర్ పాస్వర్డ్, బ్యాంక్ ఖాత ఏటీఎం/క్రెడిట్ కార్డు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దు.తెలియని యాప్స్, ఫైళ్లు, లింకులను డౌన్లోడ్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలి.సోషల్ మీడియా లేదా వీడియో కాల్స్లో పరిచయమైన వ్యక్తుల పేరుతో వచ్చే అభ్యర్థనలను వెంటనే నమ్మకుండా వారి నిజమైన గుర్తింపును నిర్ధారించుకోవాలి.ముఖం కనిపిస్తే నమ్మొద్దు.. గుర్తింపును నిర్ధారించుకోండి" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలి. తప్పుడు వార్తలు, ఫేక్ లింకులు, అనుమానాస్పద మెసేజ్లను ఇతరులకు ఫార్వర్డ్ చేయకుండా ముందుగా నిజానిజాలను తెలుసుకోవాలి. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్వర్డ్లను ఏర్పాటు చేసుకొని, సాధ్యమైన చోట రెండు దశల భద్రత (Two-FactorAuthentication)qT వినియోగించాలి. సైబర్ నేరం జరిగిన తర్వాత బాధపడటం కంటే.. జరగకముందే జాగ్రత్త పడటం మేలు" అని డీఎస్పీ తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజంలోని ఇతరులను కూడా అప్రమత్తం చేయాలని సూచించారు.సైబర్ నేరానికి గురైనప్పుడు భయపడకుండా వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే సైబర్ నేరాలపై మరింత సమాచారం, ఫిర్యాదు కోసం www.cybercrime.gov.in వెబ్సైట్ను వినియో గించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ బాలాజీ నాయక్, సైబర్ క్రైమ్ ఎస్సై రవిప్రకాష్, పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి, షీ టీం ఎస్సై అంజద్, ప్రభుత్వ హార్టికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్, డా,,వీణజ్యోషి అధ్యాపకులు, సైబర్ పోలీస్ సిబ్బంది విజయ్ కుమార్, లోకేష్, పవన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం

**టీయూడబ్ల్యూజే హెచ్--143తోనే సాధ్యం**

**తెలంగాణ ఉద్యమం నుంచి జర్నలిస్టుల సంక్షేమం వరకు సంఘం కీలక పాత్ర**

**త్వరలో నియోజకవర్గ, జిల్లా కమిటీల పూర్తి స్థాయిలో ఏర్పాటు.. రాష్ట్ర మహాసభకు సన్నాహాలు**

**సుమారు 50 మంది జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేత**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 2.**
జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే హెచ్--143 అని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రజల పక్షాన నిలిచి పోరాడిన జర్నలిస్టుల సంఘం టీయూడబ్ల్యూజే హెచ్--143 అని పేర్కొన్నారు. బుధవారం పటాన్చెరు నియోజకవర్గ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉద్యమంలో కీలక పాత్రతెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో జర్నలిస్టులు ప్రజల ఆకాంక్షలను ఎప్పటికప్పుడు సమాజం ముందుకు తీసుకెళ్లారని మారుతి సాగర్ తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో జర్నలిస్టుల హక్కులు, ప్రజల సమస్యలపై సంఘం నిరంతరం పోరాటం చేసిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడంలో టీయూడబ్ల్యూజే హెచ్--143 కీలక పాత్ర పోషించిందని చెప్పారు.రూ.42 కోట్ల నిధి ఏర్పాటుతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం జర్నలిస్టుల సంక్షేమం కోసం అప్పటి ప్రభుత్వంతో చర్చలు జరిపి రూ.42 కోట్ల నిధిని ఏర్పాటు చేయించడంలో సంఘం ముఖ్యపాత్ర పోషించిందన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్--143 ఆధ్వర్యంలో, అల్లం నారాయణ నాయకత్వంలో సాధించిన ఈ ఘనత తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ చరిత్రలో కీలక మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు, వృత్తిపరమైన భద్రత, హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు.అక్రిడిటేషన్లపై పోరాటంప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మారుతి సాగర్ ఆరోపించారు. ముఖ్యంగా అక్రిడిటేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలు వర్కింగ్ జర్నలిస్టులకు ఇబ్బందులు కలిగించేలా ఉన్నాయని అన్నారు. ఈ విషయంలో టీయూడబ ్ల్యూజే హెచ్--143 ప్రారం భంలోనే స్పందించి ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకువచ్చిందన్నారు. ఫలితంగా వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా కృషి చేశామని తెలిపారు.హక్కుల కోసం ఉద్యమిస్తాంరాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే హెచ్--143 నిరంతరం ఉద్యమిస్తుందని మారుతి సాగర్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారం కోసం అవసరమైన అన్ని వేదికలపై పోరాటం చేస్తామని అన్నారు. జర్నలిస్టులు సంఘటితంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరని, అందుకే ప్రతి జర్నలిస్టు సంఘ సభ్యత్వం తీసుకుని సంఘ బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు.త్వరలో రాష్ట్ర మహాసభరాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీలను త్వరలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని మారుతి సాగర్ తెలిపారు. అన్ని ప్రాంతాల్లో సంఘాన్ని మరింత బలోపేతం చేసిన అనంతరం రాష్ట్రస్థాయి మహాసభను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలను సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వెల్లడించారు.అనంతరం పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులకు సభ్యత్వాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి యోగానంద్, ఎలక్ట్రాన్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరిగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీధర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు తిరుపతినాయక్, భాస్కర్, జిల్లా ప్రతినిధులు వేణు, పరశురాం, రాజు, నగేష్, రాము, విజయ్ సారా తదితరులు పాల్గొన్నారు. పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గ్యారంటీల పేరుతో గారడీ

**ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్!**

**బాకీ కార్డుల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఐలాపూర్ మాణిక్ యాదవ్ తీవ్ర విమర్శలు**



**అమీన్పూర్, సెప్టెంబర్ 2 (మీడియా టుడే):**
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఆరోపించారు. హామీలు ఇచ్చి వాటిని విస్మరిస్తే ప్రజలు ప్రశ్నిస్తారని, ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సూచనలకు అనుగుణంగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో నిర్వాంచిన బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాణిక్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చాలా కాలం గడుస్తున్నప్పటికీ ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. "100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్, నేటికీ వాటిని ఎందుకు నెరవేర్చలేదు?" అని ప్రశ్నించారు."ఆరు గ్యారంటీలు ఎక్కడ? మహిళలకు తులం బంగారం హామీ ఏమైంది?" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కోసం, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇప్పటికే ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలయ్యే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటుందని, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఐలాపూర్ మాణిక్ యాదవ్ స్పష్టం చేశారు.

# ముజ్జుగూడెం గ్రామంలో వైయస్ ఆర్ వర్ధంతి వేడుకలు



**నేలకొండపల్లి సెప్టెంబర్ 2 మీడియా టుడే ప్రతినిధి**
నెలకొండపల్లి మండల పరిధిలోని ముజ్జుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేగినాటిలక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంల ోవుండే మోదుగుల శ్రీనివాస్ , కారుమంచి పూర్ణయ్య.దండా నాగేశ్వరరావు ,ఎస్ కే జానీ పాషా, సిరికొండ వెంకటేశ్వర్లు, ఉండేమోదుగుల వెంకటేశ్వర్లు, ఎస్టర్జానీ,గంధంనాగరాజు, బొడ్డుశ్రీను, చీమవిజయ్,కాంగ్రెస్.పార్టీకుటుంబసభ్యులురాజశేఖరెడ్డిఅభిమానులుతదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్

**కోదాడలో ఘనంగా కాంగ్రెస్ వైఫల్యాలపై నిరసన ధర్నా -- "బాకీ కార్డుల" పంపిణీ**

**సెప్టెంబర్ 2 నుంచి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు**

**మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ, సెప్టెంబర్ 02 (మీడియా టుడే)–:** ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజాక్షేత్రంలో పోరాటం ఉధృతం చేస్తామని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను గాలి కొదిలేసిన తీరును ఎండగడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన తీరును ప్రజలకు తెలియజేసేందుకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు కోదాడ నియోజకవర్గ స్థాయి ధర్నా కార్యక్రమం మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ కేంద్రమైన కోదాడ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ ఇచ్చిన అపరిష్కృత హామీలతో కూడిన " బాకీ కార్డుల "ను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలోకి రావడం కోసమే కాంగ్రెస్ పార్టీ నకిలీ గ్యారెంటీ కార్డులు ఇచ్చి, వాటిని ఇంట్లో బీరువాల్లో భద్రంగా దాచుకోమని ప్రచారం చేసిందని మండిపడ్డారు. నేడు ఆ కార్డులు తుప్పుపట్టి, చెదలు పట్టిపోతున్నాయే తప్ప అందులోని హామీలు అమలయ్యే దాఖలాలు లేవని, వాటి గురించి ప్రభుత్వం సమాధానం చెప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపట్టిన పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల్లో తీవ్రమైన అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. 20 శాతం కమీషన్లు ముట్టజెబితే తప్ప బిల్లులు విడుదల చేయని దుస్థితి నెలకొనడంతో కాంట్రాక్టర్లు రోడ్లెక్కి ఆందోళనలు చేసే పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలను నిలువునా మోసం చేస్తూ వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు. మరోవైపు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాజధాని హైదరాబాద్‌లో భూకబ్జాలు, అవినీతి దందాలు చేస్తూ రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేశారని మండిపడ్డారు. అబద్ధపు ప్రచారాలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం సెప్టెంబర్ 2 నుంచి 9వ తేదీ వరకు ఏడు రోజుల పాటు నియోజకవర్గంలోని గ్రామగ్రామాన నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రజా సమస్యలపై గులాబీ జెండా నిరంతరం పోరాడుతుందని తేల్చిచెప్పారు.

# అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కొనసాగిన కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల పాలన!

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాం**

**మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు అమలు**

**యువతకు ప్రాధాన్యత ఇస్తూ 70 వేలకు పైగా ఉద్యోగాల కల్పన**

**రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన**

**రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు :**

**నిర్మలా జగ్గారెడ్డి - విలేకరుల సమావేశంలో సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తోందని సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె సంగారెడ్డిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాలనను పూర్తి చేసుకుందన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు అందుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాపాలన కొనసాగుతోందన్నారు. మరో రెండేళ్లలో మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యత చేపట్టిన రెండు రోజుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే కాకుండా మహిళలను బస్సులకు యజమానులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పెట్రోల్ బంకుల నిర్వహణ, పావలా వడ్డీ రుణాలు తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ చీరలను మహిళలు ఎంతో సంతోషంగా స్వీకరిస్తున్నారని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సన్న బియ్యం పండించిన రైతులకుక్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితి ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోటికి పైగా రేషన్ కార్డులు మంజూరు చేసి పేదలకు ఆహార భద్రత కల్పించిందని ఆమె తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత చేరువయ్యాయని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని నిరుపేదల కలను సాకారం చేస్తున్నామని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. పేద కుటుంబాలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. విద్యారంగంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వచ్చిందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. వైద్య సహాయం కోసం గత ప్రభుత్వం రూ.5 లక్షల వరకు ఎల్ఓసీ అందిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కేవలం ఎన్నికల హామీలుగా కాకుండా... బాధ్యతగా భావించి అమలు చేస్తోందని ఆమె అన్నారు. రానున్న రెండేళ్లలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, బ్లాక్ ప్రెసిడెంట్ జార్జ్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు ఆర్. కిరణ్ గౌడ్, సీనియర్ నాయకుడు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల, జీజీహెచ్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

**రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలి**

**ఈ నెల 17న నర్సింగ్ కళాశాల, హాస్టల్, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి**

**సింగూర్ కాలువల లైనింగ్, కట్ట మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలి - మంత్రి దామోదర రాజనర్సింహ**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 2..** జిల్లాలో వైద్య, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్), నర్సింగ్ కళాశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలను కల్పించి ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి వైద్య ఆరోగ్యశాఖ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాల, సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలలు, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతులు, అవసరమైన పరికరాలు, నిర్వహణ, పెండింగ్ పనులు, భవిష్యత్ అవసరాలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, గర్ల్స్, బాయ్స్ హాస్టళ్లలో అవసరమైన సౌకర్యాలు, పరికరాలు, చేపట్టాల్సిన అదనపు పనులపై కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసానికి అనుకూలమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. జీజీహెచ్‌లో అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, వాటి నిర్వహణ, భవన నిర్వహణ, రోగుల సంరక్షణ, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల, హాస్టళ్లు, జీజీహెచ్‌కు సంబంధించిన వార్షిక నిర్వహణ అవసరాలను కళాశాల ప్రిన్సిపాల్, జీజీహెచ్ అధికారులతో సమన్వయం చేసుకుని, ఒక్కో అంశాన్ని గుర్తించి అవసరమైన పనులకు ప్రాధాన్యతా క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలను ఆదేశించారు. జీజీహెచ్ భవన నిర్వహణ, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, బయోమెడికల్ వేస్ట్ నిర్వహణ, మెడికల్ కళాశాల శానిటేషన్, సెక్యూరిటీ, ఎస్‌టీపీ నిర్వహణ, పీజీ గర్ల్స్ హాస్టల్, ఆడిటోరియం తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. మెడికల్ కళాశాల, జీజీహెచ్ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్న అన్ని ఏజెన్సీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పనుల నిర్వహణపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రిలో ఉన్న అన్ని వైద్య పరికరాలకు సంబంధించిన పూర్తి వివరాలు, వాటి పనితీరు, వినియోగం, మరమ్మతులు, అవసరమైన అదనపు పరికరాలపై సమగ్ర సమాచారం అందుబాటులో ఉండాలని మంత్రి సూచించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాల వివరాలను తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు నిరంతరాయంగా, నాణ్యతా ప్రమాణాలతో అందించాలని సూచించారు. మెడికల్ కళాశాలలో ఆడిటోరియం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపించాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను మంత్రి ఆదేశించారు. సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలల అభివృద్ధి పనులు, నర్సింగ్ హాస్టళ్ల పురోగతి, విద్యార్థుల సంఖ్య, టీచింగ్ ఫ్యాకల్టీ, అవసరమైన పరికరాలు, వసతి సౌకర్యాలు తదితర అంశాలపై సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు, ఇతర సౌకర్యాలను అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థులు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేలా నర్సింగ్, మెడికల్ కళాశాలల్లో అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ నెల 17న సంగారెడ్డి నర్సింగ్ కళాశాల, నర్సింగ్ హాస్టల్, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవితో జిల్లాలో పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పీహెచ్‌సీలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తదితర వైద్య సంస్థలపై మంత్రి సమీక్షించారు. ఆయా ఆసుపత్రుల్లో మిగిలిన చిన్నచిన్న పనులు, పరికరాల ఏర్పాటు, సిబ్బంది, ఇతర అవసరాలను వెంటనే పూర్తి చేసి ఈ నెలాఖరులోగా ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులతో సింగూర్ ప్రాజెక్టు పరిధిలోని కాలువల లైనింగ్ పనులు, కట్ట మరమ్మతులు, ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్‌ఫ్లో, డెడ్ స్టోరేజ్, సగటు నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, పూర్తయిన పనులు, ఇంకా అవసరమైన నిధులపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. కాలువల లైనింగ్, కట్ట మరమ్మత్తు పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన ఆస్తులు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి సంరక్షించాలని సూచించారు. కాలువల పరిరక్షణకు అవసరమైన చర్యల్లో భాగంగా పోలీస్ ఔట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. కాలువల పనులు, అవసరమైన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అభివృద్ధి పనులన్నీ త్వరితగతిన పూర్తయ్యేలా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, మెడికల్ , నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, ఆర్అండ్‌బీ, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



**కోదాడ, సెప్టెంబర్ 02 (మీడియా టుడే)–:** కోదాడ పట్టణంలోని కేఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల క్రీడా మైదానంలో, క్రీడాకారుల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను 7వ వార్డు జనసేన పార్టీ కంటెస్టెంట్ అభ్యర్థి డ్రైవర్ కాలని మారోజు తిరుమల చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. అనంతరం తిరుమల చారి మాట్లాడుతూ... దేశ పరిరక్షణ, తెలుగు రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి, భావితరాలకు భరోసానిచ్చే జీరో బడ్జెట్ రాజకీయ వ్యవస్థ కోసం పవన్ కళ్యాణ్ జనసేనను స్థాపించారని, గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజాసేవకే అంకితమైన ఆయన ఆశయ సాధనకు జనసైనికులు కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ ప్రజా సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం కులమతాలకు అతీతంగా జనసేన పార్టీ ప్రజాసేవలో ముందుంటుందని, రానున్న ఎన్నికల్లో బరిలోకి దిగి పార్టీ తన ప్రభావాన్ని చాటుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వలిగొండలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలు



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 02** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో బుధవారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎదురింటి సంధింటి రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి దాదాపుగా సంవత్సరం పాటు కాలినడకన రాష్ట్రం నలుమూలల ప్రతి గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రజల బాగోగులను స్వయంగా పరిశీలించి తాము అధికారంలోకి వస్తే బలువు బడిన వర్గాల అభ్యున్నతికి పాటుపడతామని అదేవిధంగా నిరుపేద విద్యార్థిని విద్యార్థులు పై చదువులు చదువుకోడానికి ఫీజు రియంబర్స్మెంట్ మేమే చెల్లిస్తామని పలు అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికారంలోకి వస్తే పని అభివృద్ధి పనులు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాటి నుండే రాష్ట్రంలో లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేస్తూ ఇందిరమ్మ ఇల్లు విద్యార్థిని విద్యార్థులకు పై చదువులకు ఫీజు రీయింబర్స్మెంట్ అందిస్తూ విద్యార్థులకు బలహీన వర్గాల నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడ్డారని ఈ సందర్భంగా తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాన్ని మంజూరు చేశారని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పులిపాక జానకి రాములు డిసిసి కార్యదర్శి చెరుకు శివయ్య గౌడ్ కార్యవర్గ సభ్యులు ఎండీ కుర్షిద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి శాఖ గ్రంథాలయం అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ మేరు శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త కూర వెంకటేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతయ్య, గుండు దానయ్య మాజీ ఉపసర్పంచ్ పబ్బు సురేందర్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని లింగయ్య కాసుల వెంకన్న గంగాధరి రాములు మైసోళ్ళ యాదగిరి మారగోని నరసింహ దండే మల్లికార్జున్ గోద అచ్చయ్య చిలుగూరి సత్తిరెడ్డి గోగికార్ వేణు ఎమ్మె లక్ష్మయ్య కీర్తి వెంకటేశం బత్తిని రవీందర్ ఎమ్మే లింగస్వామి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొని వైయస్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 12,000 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి

## తహసిల్దార్ కార్యాలయం ముందు ఏబీవీపీ ఆందోళన.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 2):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట లో ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తాసిల్దార్ కార్యాలయం ఆఫీస్ ముందు బుధవారం తెలంగాణ ఏబీవీపీ రాష్ట్ర పిలుపుమేరకు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల సమస్యలపై మరియు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రీయింబర్స్మెంట్ మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ విద్యార్థులతో తహసిల్దార్ కార్యాలయం ముందు ఏబీవీపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఏబీవీపీ నాయకులు డిప్యూటీ ఉప తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ అచ్చంపేట శాఖ నాయకులు భాను ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన సుమారు రూ.12,000 కోట్ల బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ఫీజులు చెల్లించలేక అనేక మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించలని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాల్సిన ప్రభుత్వం, బకాయిలను విడుదల చేయకుండా వారి విద్యాభ్యాసానికి ఆటంకం కలిగించడం సరికాదని ఏబీవీపీ నాయకులు అన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం తమ డిమాండ్లను నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే విద్యార్థులంతా ఏకమై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్తలు భాను ప్రసాద్, మహేష్, రామ్ జశ్వంత్, ఎం రాము, సంతోష్, మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయంలో చోరీ చేసిన దొంగల పట్టివేత

### -72 గంటల్లో కేసును చేదించిన పోలీసులు

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 2:**
రాయికల్ పట్టణంలోని శివాలయంతో పాటు మండలంలోని అల్లీపూర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో, శివాలయంలో చోరీకి పాల్పడిన ముగ్గురు మైనర్ బాలురను పోలీసులు పట్టుకున్నారు. రూరల్ సిఐ సుధాకర్, ఎస్సై సుధీర్ రావు ఆధ్వర్యంలో 72 గంటల్లో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు నిందితులను గుర్తించి, వారి వద్ద నుంచి చోరీ చేసిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కేసును వేగంగా ఛేదించిన పోలీసుల పని తీరును స్థానికులు అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో భారీ ధర్నా

### 420 ఫీట్ల బ్యానర్ ప్రదర్శన



ప్రజా సమస్యలపై పోరాటం.. ప్రజల పక్షాన బీఆర్ఎస్ : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ ॰ రోడ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు, అమలు కాని హామీలు, ప్రజలను మోసం చేసిన తీరును నిరసిస్తూ బుధవారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు హాజరైనారు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలపై నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం నాగేశ్వరావు,తునికి సంధ్య రాణి,మంజుల మరియు మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షుడు లు దీ=ా పార్టీ నాయకులు మహిళ సోదరీమణులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 4,11,00,000 కోట్లు పొంది

### మోసపూరిత రిజిస్ట్రేషన్ కేతుల్లో సబ్ రిజిస్ట్రార్ అరెస్టు






**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 02**
రిజిస్ట్రేషన్లకు సహకరించిన అప్పటి సబ్-రిజిస్ట్రార్ అరెస్ట్ పలు స్థిరాస్తి మోసం కేసుల్లో కీలక నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్ తెలిపారు. బుధవారం డీసీపీ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ ఇన్స్పెక్టర్ ఆర్కపల్లి ఆంజనేయులు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కీసర సబ్ రిజిస్టర్ మహమ్మద్ యూసుఫ్ రెహమాన్ చేసిన అక్రమాలపై కేసుల దర్యాప్తు పోలీస్ కమిషనర్ సుమతీ పర్యవేక్షణలో జవహర్ నగర్ ఏసిపి చక్రపాణి మార్గదర్శకత్వంలో ఇన్స్పెక్టర్ ఆర్కెపల్లి ఆంజనేయులు కేసు నమోదు చేశారని తెలిపారు. రూ. 4,11,00,000 కోట్లు పొంది వివిధ స్థిరాస్తి మోసం, నకిలీ పత్రాలు, మోసపూరిత రిజిస్ట్రేషన్ కేసుల దర్యాప్తులో భాగంగా, అప్పటి సబ్-రిజిస్ట్రార్ మహమ్మద్ యూసుఫ్ ఉర్ రెహమాన్ పాత్రకు సంబంధించిన కీలక ఆధారాలు వెలుగులోకి వచ్చాయన్నారు. దర్యాప్తులో, వివిధ రియల్ ఎస్టేట్ మధ్యవర్తులు, డాక్యుమెంట్ రైటర్లు, జిపిఏ హోల్డర్లు, నకిలీ విక్రేతలు, ఇంపర్సనేటర్లు, రుణగ్రహీతలు ఇతర నిందితులతో కలిసి నకిలీ, కల్పిత తారుమారు చేసిన స్థిరాస్తి పత్రాలను ఉపయోగించి రిజిస్ట్రేషన్లు చేయడం, తద్వారా ఆ పత్రాలను ఆధారంగా చేసుకొని తదుపరి మోసపూరిత లావాదేవీలు, గృహ రుణాలు పొందేందుకు సహకరించినట్లు ఆయన పాత్రపై దర్యాప్తులో ఆధారాలు లభించాయన్నారు.ప్రత్యేక దర్యాప్తులో, నిందితులు నకిలీ మరియు తారుమారు చేసిన స్థిరాస్తి పత్రాలను సృష్టించి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తులను రుణగ్రహీతలుగా వినియోగించి, వివిధ బ్యాంకులు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థల నుండి గృహ రుణాలు పొందిన వ్యవస్థీకృత మోసం వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఇప్పటి వరకు చేపట్టిన దర్యాప్తులో సుమారు రూ.4,11,00,000 కోట్లు మోసపూరితంగా పొందినట్లు గుర్తించామన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే : కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 02**



యాదాద్రి భువనగిరి జిల్లా:వలిగొండ మండల పరిధిలోని నాగారం గ్రామ మాజీ ఎంపీటీసీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెలిదె నాగేశ్వర్ నూతన గృహప్రవేశ కార్యక్రమం బుధవారం రోజు నిర్వహించారు. మాజీ ఎంపిటిసి బెలిదె నాగేశ్వరరావు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వలిగొండ మండల, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను మళ్లీ సీఎంను చేయడం

**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడమే ధ్యేయంగా కార్యకర్తలు పని చేయాలి**

**బిఆర్ఎస్ నాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి - శంషాబాద్ లో చేపట్టిన నిరసన సక్సెస్. భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు.**

**బాకీ కార్డులు పంపిణీ చేసిన కార్తీక్ రెడ్డి.**



**శంషాబాద్. సెప్టెంబర్ 2. న్యూస్ టుడే.**
ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి తాగనంపి మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి ని చేయడమే ధ్యేయంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శంషాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా కొత్వాల్ గూడ పార్టీ అధ్యక్షుడు కోనమూల శ్రీనివాస్. శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి. శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచెర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిరసన సభకు విశేష స్పందన లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు బాకీపడిన మొత్తాలను వివరిస్తూ బాకీ కార్డులను మార్కెట్లో పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేంద్రనగర్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ కేవలం 1000 రోజుల్లోనే ప్రభుత్వం అపఖ్యాతిని మూటగట్టుకున్నదని అన్నారు. రాబోయే రెండేళ్లలో ఆ పార్టీకి నాయకులు కార్యకర్తలు కరువవుతారని వీధుల్లో కనిపిస్తే ప్రజలు తరిమికొట్టే పరిస్థితి వస్తుందని కార్తీక్ రెడ్డి హెచ్చరించారు . దోచుకోవడం దాచుకోవడం తప్ప కాంగ్రెస్ నాయకులకు మరి ఏమి తెలియదని వందల ఎకరాల విలువైన భూములను అప్పనంగా అమ్ముకుంటున్న ప్రభుత్వం పేద ప్రజలకు కనీసం 60 గజాల స్థలాన్ని ఇవ్వాలని ఆలోచన కూడా లేకుండా పనిచేస్తుందని కార్తీక్ రెడ్డి ఆరోపించారు . మరికొన్ని రోజులైతే ప్రజలు కాంగ్రెస్ నాయకులను తరిమికొట్టే సమయం వస్తుందని అన్నారు. భూకంపా కోణాలకు కెరాఫ్ అడ్రస్ గా కాంగ్రెస్ పార్టీ మారిందని దీనిని గమనిస్తున్న ప్రజలు సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. వారం రోజులపాటు వివిధ అంశాలపై క్షేత్రస్థాయిలో ఆందోళన చేపడుతామని కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభివృద్ధి గురించి ఏమాత్రం ఆలోచించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రకాష్ గౌడ్ కు ప్రజలు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలో చెక్కల ఎల్లయ్య ముదిరాజ్. ఏనుగు మురళీధర్ రెడ్డి. దిద్యాల జయమ్మ శ్రీనివాస్. డిసిసిబి మాజీ డైరెక్టర్ బూర్కుంట సతీష్, పార్టీ నాయకులు జొన్నాడ రాఘవేందర్. దేవరంపల్లి బుచ్చిరెడ్డి. జయసింహా. మశీచర్ల శ్రీనివాస్. దీపా మల్లేష్. రాహుల్ గాజుల. గూడెపు అశోక్ తదితరులు పాల్గొన్నారు .

# 22ఏ, రీ సర్వేలను పకడ్బందీగా నిర్వహించాలి

**22ఏ, రీ సర్వేలను క్షేత్రస్థాయిలోపరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**తొర్రూర్,సెప్టెంబర్ 02(మీడియా టుడే)**
ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా,మహబూబాబాద్ జిల్లాలోరీసర్వేకు,ఎంపికైన(70)గ్రామాలలోసర్వేకొనసాగుత ంందని,పకడ్బందీగాసర్వేలు,నిర్వహించాలని కలెక్టర్స్నేహ,శబరిష్,సంబంధితఅధికారులను,ఆదేశించార ూ. కలెక్టర్ స్నేహ శబరిష్, బుధవారం జిల్లాలోని తొర్రూరు మండల కేంద్రంలో రీ సర్వేకు ఎంపికైన గ్రామాలు జమిస్తాన్పురం, కానాపురం, వెంకటాపురం, కర్కాల, గోపాలగిరి, మడిపల్లి, ఈరోజు జమస్తాన్పూర్ లో జరుగుతున్న రీసర్వేలు,కలెక్టర్,స్వయంగా,పరిశీలించారు, ఈ సందర్భంగా ఇప్పటివరకు గ్రామంలో (190) ఎకరాల పట్టా భూములను సర్వే చేయడం జరిగిందని, జులై 10 నుండి సర్వే కొనసాగుతుందని, లక్ష్యం లోపు పూర్తి చేయాలని సంబంధిత,అధికారులను,ఆదేశించారు.అనంతరం తొర్రూరు తహసిల్దార్,కార్యాలయంలో 22ఎ, పైనిషేధితజాబితాలో,వ్యవసాయతర భూముల ను సక్రమంగా గుర్తించాలని, భూసమస్యలకు సంబంధించి రికార్డులలో ఎక్కడైనా వ్యవసాఏతం,భూములప్రభుత్వ, కార్యాలయాలు,స్కూలు,సబ్టేషన్,తదితరఅంశాలపై,ప్రత్యేక ంగాతనిఖీలు,నిర్వహించాలని,ప్రభుత్వ సూచించిన ప్రకారం 22 ఏ, ను పకడ్బందీగాఅమలుచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కార్యాలయ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించాలని సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## ములుగు జిల్లా పాలంపేటలోని 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు

**భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) అధికారిక పత్రికా ప్రకటన**



**ములుగు జిల్లా వెంకటాపూర్ రామప్ప సెప్టెంబర్02(మీడియా టుడే)**
తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా' (ప్రత్యేక సంచిక) పార్ట్-××లోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (ఊ) కింద ప్రచురితమైంది. "ప్రాచీన కట్టడాలు-పురావస్తు ప్రదేశాలు-అవశేషాల చట్టం-1958" (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప-సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది.ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం 'కాకతీయ రుద్రేశ్వర' (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది.ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.

## జేడి మల్లంపల్లిలో అత్యంత వైభవంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు శుభాకాంక్షల వెల్లువ**

**భారీ కేక్ కట్ చేసి పటాకులు కాల్చి సంబరాలు జరిపిన అభిమానులు**

**మల్లంపల్లి మండల కేంద్రంలో హోరెత్తిన 'పవర్ స్టార్' నినాదాలు**



**ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 2 (మీడియో టుడే):**
ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో పవన్ కళ్యాణ్ అభిమానులు అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని మల్లంపల్లి పరిసర ప్రాంతాలకు చెందిన అభిమానులంతా ఒకచోటికి చేరి పండుగ వాతావరణంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ భారీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అభిమానుల జైకారాల మధ్య భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పటాకులు కాల్చి, నినాదాలతో మల్లంపల్లి వీధులను హోరెత్తించారు. సినీ రంగంలో పవర్ స్టార్‌గా కోట్లాది మంది గుండెల్లో స్థానం సంపాదించుకుని, ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి నిస్వార్థ సేవలతో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన పవన్ కళ్యాణ్ ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభిమానులు కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరితపించే పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు మహమ్మద్ ఖలీల్, మురహరి విజయకాంత్, అశోక్, సంతోష్, కోయిల నవీన్‌లతో పాటు పలువురు స్థానిక అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆలేరు మండలం మంతపురి గ్రామంలో మార్నింగ్ వాక్



**మీడియా టుడే,సెప్టెంబరు02/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ నిర్వహించారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి, గ్రామంలో ప్రధాన మౌలిక సమస్యలు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అందరికీ అందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు పెళ్లిళ్లు చేస్తున్నారని అలా చేయడం నెరమన్నారు.మన అమ్మాయిల భవిష్యత్ బాగుండాలంటే 18సంవత్సరాలు నిండిన తర్వాత పెళ్లిళ్లు జరపాలని అవగాహన కల్పించారు.